సాక్షి 24|7

అనంతపురం

శుక్రవారం 5-1-2018



గలీజులు

చంద్రమౌళీశ్వరునికే శఠగోపం

7లో▸




# ఉరిమే ఉత్సాహం



## 'ప్రజాసంకల్పం' సక్సెస్..

- కదనోత్సాహంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- జగన్ హామీలు.. ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రచారం చేయాలని నిర్ణయం
- తాగు, సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రణాళిక
- 'నవరత్నాలు'ను పల్లెపల్లెనా వివరించేందుకు సిద్ధం

సాక్షి ప్రతినిధి, అనంతపురం

విపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'ప్రజాసంకల్ప యాత్ర' దిగ్విజయం కావడంతో ఆ పార్టీ శ్రేణులు కదనోత్సాహంతో ఉన్నాయి. గత నెల 4 నుంచి 28 వరకూ

- మిగతా 2లో▸

# నిరసనల హోరు

- జన్మభూమి సభల్లో జనాగ్రహం
- సమస్యలపై నిలదీతలు
- గ్రామాల్లోకి రాకుండా అధికారులను అడ్డుకున్న వైనం

టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న 'జన్మభూమి – మాఊరు' సభలు నిరసనలు, నినాదాలతో మార్మోగుతున్నాయి. పింఛన్ రాలేదని ఒకరు..ఇల్లు మంజూరు కాలేదని మరొకరు.. ఎన్నోమార్లు అర్జీలిచ్చినా రేషన్ కార్డు మంజూరు చేయలేదని ఇంకొకరు..ఇలా వివిధ సమస్యలపై జనం ఎక్కడికక్కడ అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

– వివరాలు 7 లో



సోమందేపల్లి: కేతిగానిచెరువులో పింఛన్ కోసం వచ్చి సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలు గంగమ్మను ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

## ముగిసిన కళోత్సవం

- ఉర్రూతలూగించిన కళాజాతా
- ముఖ్య అతిథిగా పాల్గొన్న తమ్మారెడ్డి భరద్వాజ
- కళాకారులంతా ఏకతాటిపైకి రావాలని పిలుపు



ఉరుములు వాయిస్తున్న అనంతపురం కళాకారులు

– వివరాలు 2లో

# ముగిసిన కళోత్సవం

**అనంతపురం కల్చరల్:** కళాభిమానులను, కళాకారులను మూడు రోజులుగా అలరించిన బళ్లారి రాఘవ స్మారక సాంస్కృతిక ఉత్సవాలు గురువారం రాత్రి ముగిశాయి. ప్రజా నాట్య మండలి 9వ మహాసభల్లో భాగంగా సాగిన ఉత్సవాల్లో వివిధ జిల్లాల కళాకారులు తమ ప్రతిభాపాటవాలతో ఆహూతులను అలరించారు. ముఖ్యంగా కర్నూలు జిల్లా కళాకారులు ప్రదర్శించిన 'ఏది నిజం' టపటప నృత్య రూపకాలకు ప్రశంసలు దక్కాయి. అలాగే నెల్లూరు కళాకారులు వ్యంగ్య రూపకాలతో నేటి సినీ, టీవీ కార్యక్రమాలను ఎద్దేవా చేస్తూ ప్రదర్శించిన నృత్యం అందరిని నవ్వించింది. నెల్లూరు కళాకారులు గిరిజన నృత్యంతో, ప్రకాశం కళాకారులు చైతన్య గీతాలతో మెప్పించారు. సంప్రదాయ ప్రాచీన కళారూపాలైన కోలాటం, చెక్కభజన, ఉరుములు


ఉత్సవాల్లో కళాకారుల నృత్యరూపకం

ప్రదర్శనలతో అనంత కళాకారులు కదం తొక్కారు. ఉర్రూతలూగించే ఆట పాటతో మైమరపించారు. అనంత ప్రజా గాయకుడు లెనిన్ 'పాడవోయి చైతన్య గీతి' అంటూ ఆలపించిన గీతం మంత్రముగ్ధులను చేసింది.

**కళా వారసత్వం స్ఫూర్తిదాయకం**

దశాబ్దాల తరబడి తెలుగు నేలపై సాగిన ఎన్నో పోరాటాలకు ప్రజానాట్య మండలి స్ఫూర్తినిచ్చిందని ప్రముఖ సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో కళలపై, తిండిపై, ఆచార వ్యవహారాలపై దాడి జరుగుతోందని, దీనిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు కళాకారులందరూ ఏకతాటిపై నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే జిరసం అధ్యక్షులు చంద్రశేఖర్, జూపల్లి ప్రేమ్‌చంద్, డాక్టర్ రమేష్‌నారాయణ, తదితరులు ప్రజా నాట్య మండలి వారు కళలకు మళ్లీ వైభవాన్ని తెచ్చారని కొనియాడారు. అనంతరం తమ్మారెడ్డి భరద్వాజ్‌ను బళ్లారి రాఘవ స్మారక ఉత్సవాల కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, డాక్టర్ శాంతి నారాయణ, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు యాదగిరి, గోవిందరాజులు, ఈశ్వరయ్య, కృష్ణవేణి, ఖాన్, డాక్టర్ జెన్నె ఆనంద్, డాక్టర్ నాగేంద్ర,రసూల్, ఐద్వా నాయకురాలు సావిత్రమ్మ, సీపీఎం నాయకులు ఓబుళు, రాంభూపాల్ పాల్గొన్నారు.

# ఉరిమే ఉత్సాహం

▶మొదటిపేజీ తరువాయి

సాగిన పాదయాత్రలో జన తమ సమస్యలు, ప్రభుత్వ తీరుతో నష్టపోయిన వైనాన్ని జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. వారి సమస్యలన్నీ విన్న జగన్ కూడా బహిరంగసభల్లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ నేపథ్యంలోనే జగన్ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ నేతలు నిర్ణయించుకున్నారు.

**రాప్తాడు నియోజకవర్గానికి సాగునీరు**

దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన హంద్రీ–నీవా సుజల స్రవంతి పథకం ద్వారా 2012 నుంచి జిల్లాకు కృష్ణాజలాలు వస్తున్నా... సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభల్లో తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. పిల్ల కాలువలు నిర్మించి ఉంటే ఇప్పటికే 1.80లక్షల ఎకరాలకు సాగునీరు అందించొచ్చని చెప్పారు. 2014 నుంచి అధికారంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఇప్పటి వరకూ డిస్ట్రిబ్యూటరీలపై దృష్టి సారించలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే ఆయకట్టుకు నీళ్లిస్తామన్నారు. ఈ విషయాన్ని 'అనంత' నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. ఇదే జరిగితే ఫేజ్–1, 2లో 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. దీంతో పాటు హంద్రీ–నీవా, పీఏబీఆర్ కుడి కాల్వ నుంచి రాప్తాడు నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని రాప్తాడు బహిరంగసభలో జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీపై నియోజకవర్గంలో తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. దీంతో పాటు గంగులకుంట చెరువుకు కూడా నీళ్లిస్తామని చెప్పడం, మూత పడిన ఎఫ్‌సీఐ గోదామును తెరిచి వలసలు నివారిస్తామనే హామీలపై కూడా తీవ్ర చర్చ నడుస్తోంది. వీటిని మరింతగా జనాల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు.


**సాగునీటిపై మరింత శ్రద్ధ**

వైఎస్సార్ హయాంలో చాగల్లు, పెండేకల్లు, ముచ్చుకోట ప్రాజెక్టులు పూర్తయినా వాటికి ఇప్పటి వరకూ సాగునీటి కేటాయింపులు లేవు. అలాగే హెచ్చెల్సీ ద్వారా 2014కు ముందు ఏడాదిలో 5 నెలలు నీరు పారితే, ఇప్పుడు రెండు నెలలు కూడా నీరు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు, హెచ్చెల్సీ ద్వారా వాటా మేరకు నీటిని రాబట్టే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులు సిద్ధమయ్యారు. పీఏబీఆర్ నుంచి ముద్దలాపురం, ఇప్పేరు చెరువులకు నీరిందిస్తామని ప్రజలకు వివరించనున్నారు.

**తాగునీటి సమస్యకు పరిష్కారం చూపే దిశగా...**

వైఎస్సార్ తన హయాంలో మంచినీటి పథకం ద్వారా 'అనంత' కార్పొరేషన్ దాహార్తి తీర్చారు. శ్రీరామరెడ్డి తాగునీటి పథకం ద్వారా హిందూపురం వరకూ మంచినీరు అందుతోంది. కానీ రాప్తాడు నియోజకవర్గం పాపంపేట, కదిరి, ధర్మవరం, శింగనమల, ఉరవకొండ, గుంతకల్లు, గుత్తితో పాటు చాలా ప్రాంతాల్లో తాగునీటి సమస్య వేధిస్తోంది. ఈ నేపథ్యంలోనే వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే హెచ్చెల్సీ, హంద్రీ–నీవా నీటి ద్వారా శాశ్వతంగా తాగునీటి సమస్యనే పరిష్కరించాలని ఆ పార్టీ నేతలు అధినేత దృష్టికి తీసుకువెళ్లారు. ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. వీటితో పాటు జగన్ ప్రకటించిన నవరత్నాల ప్రాధాన్యతను కూడా ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమయ్యారు.

**నీళ్లిచ్చి తీరుతాం**



పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌ను 10 వేల నుంచి 44 వేల క్యూసెక్కులకు వైఎస్సార్ పెంచారు. హంద్రీ–నీవాకు 5 టీఎంసీలతో చంద్రబాబు శంకుస్థాపన చేస్తే, వైఎస్సార్ దాన్ని 40 టీఎంసీలకు పెంచారు. హంద్రీ–నీవా ద్వారా 'సీమ'లో 6.05 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తే 3.50 లక్షల ఎకరాలకు 'అనంత'లో అందుతుంది. ఇవన్నీ వైఎస్సార్ కలలు. వాటిని త్వరలోనే సాకారం చేస్తాం.

**– అనంత వెంకట్రామిరెడ్డి, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు**

**చేసేవే చెబుతాం..**



జిల్లా వాసులంతా ఉపాధి వలసలు పోతున్నారు. జీడిపల్లి, గొల్లపల్లి రిజర్వాయర్‌కు నీళ్లొచ్చాయంటే అది వైఎస్ ఘనతే. నీళ్లున్నా ఆయకట్టుకు ఇవ్వలేని దారుణస్థితి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే తాగు, సాగు నీటి సమస్యకే ప్రాధాన్యత ఇస్తాం. అలాగే ప్రత్యేక ప్రణాళికతో పారిశ్రామిక అభివృద్ధి చేస్తాం. కూలీలకు పనిదొరికేలా ఉపాధిహామీ పథకాన్ని ప్రక్షాళన చేస్తాం. ఇవన్నీ ప్రజలకు వివరిస్తాం.

**– శంకర్‌నారాయణ, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు**

## సవరణ

1-1-2018వ తేది సాక్షి 6వ పేజిలో ప్రచురించిన ఎ.పి. సర్వశిక్ష అభియాన్ ఆర్.సి.నెం. 455/బి3/ఎపి., ఎస్.ఎస్.ఎ / టి.ఎల్.ఎం./2017 ప్రకటనలో టెండర్ షెడ్యూలు కొనుగోలు మరియు పొందుటకు ఆఖరి తేది 7-1-2018 సాయంత్రం 5-00 గం॥లకు అని సవరించి చదువుకొనగలరు.



## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
టౌన్ బ్రాంచ్, హిందూపురం, అనంతపురము జిల్లా

**A/C No. 62269636630 (H/L)**

### స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

**చట్టం - రూల్ 8(1) మరియు (2) క్రింద అనుబంధం-IV**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్ బ్రాంచ్, హిందూపురం, అనంతపురము జిల్లా** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **24-10-2017** తేది డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీత : **శ్రీమతి వై. సారమ్మ భర్త వెంకటేశులు, డి.నెం. 25-1-107, అహ్మద్ నగర్, హిందూపురం, అనంతపురము జిల్లా.** గ్యారంటార్ : **శ్రీ వై. వెంకటేశులు, డి.నెం. 25-1-107, అహమ్మద్ నగర్, హిందూపురం, అనంతపురము జిల్లా.** వారిని సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా సంబంధింత నోటీసులో తెలిపిన రుణ మొత్తం తేది **24-10-2017** నాటికి **రూ. 10,82,463/- (పది లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల అరవై మూడు రూపాయల మాత్రమే)** లను **25-10-2017** నుండి అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, చార్జీలు, వ్యయాలు మొ॥ వాటితో తిరిగి చెల్లించవలసినదిగా కోరారు.(ఏవైనా చెల్లింపులు వుంటే మినహాయించబడును)

సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **30-12-2017** తేదీన స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు, గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియచేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహారం జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీతను, గ్యారంటార్లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో ఏవేని వ్యవహారాలు జరుపదలిస్తే **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్ బ్రాంచ్, హిందూపురం, అనంతపురము జిల్లా** వారికి **రూ. 10,82,463/-** అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ చెల్లించుటకు లోబడి ఆ విధంగా చేయవచ్చును.

**తనఖా పెట్టిన ఆస్తి పూర్తి వివరణ**

హిందూపురం ఆర్.డి. మరియు యస్.ఆర్.డి. హిందూపురం మున్సిపల్ ఏరియాలోని గల ఆస్థి వివరం

హిందూపురం, అహ్మాద్ నగర్‌లోని సర్వే నెం. 41-1ఎ, ప్లాట్ నెం. 4, డి.నెం. 25-01-107 గల రెసిడెన్షియల్ బిల్డింగ్ క్రింద మరియు మొదటి అంతస్తు యొక్క కొలతలు 143.33 చ.గ.లు. ఈ ఆస్తి వై. సారమ్మ భర్త వై. వెంకటేశులుకు చెందినది.

| బాబు | పార్ట్ | సర్వే నెం. | ఎ.సి. | విస్తీర్ణం | డి.నెం. |
|---|---|---|---|---|---|
| ప్రభుత్వ ఖుష్కి | 2 | 41-1ఎ | 0.86 1/4 పైకి | 143.33 | 25-1-107 |

**సరిహద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 5; **పడమర :** ప్లాట్ నెం. 3 ఖాళీ స్థలం ; **ఉత్తరం:** శ్రీ పెద్ద అంజినప్ప మరియు ఇతరులకు చెందిన ఖాళీ స్థలం; **దక్షిణం :** 20 అడుగుల వెడల్పు రోడ్డు

తేది : 30-12-2017
ప్రదేశం : హిందూపురం

**సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్ బ్రాంచ్, హిందూపురం, అనంతపురము జిల్లా**

# ఆస్పత్రిలో పేలిన సిలిండర్

• పరుగులు తీసిన రోగులు

అనంతపురం న్యూసిటీ:

ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని ఎఫ్‌ఎం వార్డులో గురువారం ఉదయం సిలిండర్ పేలడంతో రోగులు భయాందోళనకు గురై పరుగులు చేశారు. వివరాల్లోకి వెళితే..రుద్రంపేటకు చెందిన చిట్టి అనే యువతి పరిస్థితి విషమించడంతో స్టాఫ్‌నర్సులు రాణి, శ్రీదేవి ఆక్సిజన్ అందించేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఒక్కసారిగా సిలిండర్ పేలింది. పెద్ద శబ్దం రావడంతో అంతా భయభ్రాంతులకు గురయ్యారు. రోగులు ఎఫ్‌ఎం వార్డు నుంచి ఆర్థో వార్డు వైపునకు పరుగులు తీశారు. ఈ క్రమంలో స్టాఫ్‌నర్సు శ్రీదేవికి స్వల్పగాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న చిట్టిని అక్కడే ఓ వ్యక్తి ఏఎంసీకు తరలించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

**పేలుతున్న సిలిండర్లు:** ఆస్పత్రిలో సిలిండర్లు పేలడం పరిపాటిగా మారిపోయింది. గత నెలలోనూ ఎఫ్‌ఎం వార్డులో సిలిండర్ పేలిన విషయం విధితమే. ఇప్పటికీ మూడుసార్లు సిలిండర్లు పేలాయి. మరోసారి ఇలాంటి ఘటన చేసుకోవడంతో రోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వాస్తవంగా సిలిండర్లు సరఫరా చేసే సమయంలో అవి నాణ్యతగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేసే నాథులు కరువయ్యారు.


పేలిన సిలిండర్


ఏఎంసీలో చికిత్స పొందుతున్న చిట్టి

# నగదు అపహరణ

**గుత్తి:** స్థానిక అనంతపురం రోడ్డులో ఉన్న ఆర్ ఆర్ హోటల్ వద్ద గురువారం ఓ మహిళకు చెందిన రూ.లక్షా పదివేలు అపహరణకు గురైంది. పోలీసులు, బాధితురాలు తెలిపిన మేరకు.. మండలంలోని బాచుపల్లి గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి కొన్ని రోజుల క్రితం వేరుశనగ కాయల్ని ఒక వ్యాపారికి విక్రయించింది. అతను రెండు రోజుల క్రితం రూ.లక్షా వేలు ఆదిలక్ష్మి బ్యాంకు ఖాతాలో జమ చేశాడు. ఆదిలక్ష్మి తన కుమారుడు బాలకృష్ణతో కలిసి గురువారం గుత్తి సిండికేట్ బ్యాంకులో తన ఖాతాకు జమ అయిన రూ.లక్షా పదివేలు డ్రా చేసుకుంది. డబ్బు సంచిని బైక్ సైడ్‌బ్యాగులో పెట్టింది. అనంతరం పక్కనే ఉన్న ఓ హోటల్‌కి వెళ్లి టిఫిన్ చేసి బాచుపల్లికి బయలుదేరారు. మార్గమధ్యలో గాంధీ చౌక్ వద్ద జామపండ్లు కొనుగోలు చేసేందుకు బైక్ ఆపారు. బ్యాగులో డబ్బు తీసుకోవడానికి ప్రయత్నించగా కనిపించలేదు. దీంతో లబోదిబోమంటూ హోటల్, బ్యాంకుకు వెళ్లి ఆరా తీశారు. అయినా డబ్బు దొరకలేదు. దీంతో పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ వలిబాషు సిండికేట్ బ్యాంకుతో పాటు హోటల్‌లోని సీసీ కెమెరా పుటేజీలు పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


కంటతడి పెడుతున్న బాధితురాలు ఆదిలక్ష్మి

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

**లేపాక్షి:** మండల కేంద్రమైన లేపాక్షి గ్రామానికి చెందిన సురేష్(28) అనే వ్యక్తి మనస్తాపానికి గురై ఆత్యహత్య చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు తెలిపారు. ఆయన తెలిపిన మేరకు.. సురేష్ లేపాక్షి ఎమ్మార్సీలో కాంట్రాక్ట్ బేసిక్ కింద అటెండర్‌గా పని చేస్తున్నాడు. ఈయనకు భార్య అక్షయ, కుమారుడు ఉన్నారు. కుటుంబంలో సమస్యలుండటంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం వేకువజామున ఇంటి పైకప్పుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని హిందూపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.


మృతి చెందిన సురేష్

## దాబాపై దాడులు : డ్రగ్స్ స్వాధీనం

• ఇద్దరు వ్యక్తుల అరెస్టు
• 2.540 కిలోల నార్కోటిక్ డ్రగ్స్ స్వాధీనం

**గుత్తి :** స్థానిక కాసేపల్లి సమీపంలో(టోల్‌గేట్) ఉన్న ఓ పంజాబీ దాబాపై గురువారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు దాడులు చేసి నార్కోటిక్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో గురువారం సీఐ రాజశేఖర్ గౌడ్ విలేకరులకు వివరించారు. కాసేపల్లి వద్ద ఉన్న పంజాబీ దాబాలో కొన్ని రోజులుగా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయి. లారీ డ్రైవర్లు డ్రగ్స్‌ను కొనుగోలు చేసేవారు. సమాచారం తెలియడంతో పోలీసులు నిఘా వేశారు. ఈ క్రమంలో ఎన్‌డీపీఎస్‌కు సంబంధించిన పప్పీ హస్క్, పప్పీ హస్క్ పౌడర్(నార్కోటిక్ డ్రగ్)ను కల్లూరుకు చెందిన దాబా నిర్వాహకులు హర్మిందర్ సింగ్ అలియాస్ దీపక్, గురుప్రీత్ సింగ్‌లు లారీ డ్రైవర్లకు 200 గ్రాములు రూ.1000 చొప్పున విక్రయిస్తున్నారు. సీఐ రాజశేఖర్ గౌడ్, ఎస్‌ఐలు ప్రసాద్ రావు, పృథ్వీరాజ్ తమ సిబ్బందితో కలిసి మూకుమ్మడిగా దాడి చేశారు. విక్రయదారులు హర్మిందర్ సింగ్, గురుప్రీత్ సింగ్‌ను అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రూ.50 వేలు విలువ చేసే 2.540 కిలో గ్రాముల నార్కోటిక్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విక్రయదారులను పట్టుకోవడంలో సహకరించిన సిబ్బంది పెన్నయ్య, చలం, శ్రీనివాసులు, కిష్టప్ప, ఈశ్వరయ్య, రాజగోపాల్, కృష్ణవేణి, గంగాబాయి, శాంతకుమారిను సీఐ రాజశేఖర్ గౌడ్ అభినందించారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారన్నారు.


డ్రగ్ నిందితులను చూపుతున్న పోలీసులు

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

**లేపాక్షి:** లేపాక్షి మండలం చోళసముద్రంకు చెందిన రుక్మిణి (45) అనే మహిళ గురువారం కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి బంధువులు తెలిపిన మేరకు.. రుక్మిణి భర్త తాగుడుకు బానిసై తరుచూ గొడవపడేవాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి పైకప్పుకు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గమనించి 108కు సమాచారం ఇచ్చారు. వాహనం వచ్చేలోగా రుక్మిణి మృతి చెందింది.

## నార్పలలో వివాహిత..

**నార్పల :** మండల కేంద్రంలోని చైతన్యకాలనీకి చెందిన నారాయణస్వామి భార్య లక్ష్మి(20) గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. ఆయన తెలిపిన మేరకు.. లక్ష్మి తరచూ కడుపునొప్పితో బాధపడేది. బుధవారం రాత్రి నొప్పి అధికం కావడంతో భరించలేక ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరేసుకుంది. మృతురాలి తండ్రి కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.


మృతురాలు లక్ష్మి

## కూతురుపై లైంగిక దాడి.. తండ్రికి జీవిత ఖైదు

**కళ్యాణదుర్గం:** కన్న కూతురిని లైంగికంగా వేధించిన ఓ కసాయి తండ్రికి జిల్లా న్యాయమూర్తి జీవిత ఖైదు విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చారు. అలాగే నిందితుడికి రూ.1 లక్ష జరిమానా విధించారు. ఈ జరిమానా చెల్లించని పక్షంలో మరో 6 నెలలు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బాధిత బాలికకు ప్రభుత్వం రూ.2 లక్షలు పరిహారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ టీఎస్ వెంకటరమణ వెల్లడించారు. కంబదూరు గ్రామంలో 2017 ఆగస్టు 6వ తేదీన యూపీ రామాంజనేయులు అనే వ్యక్తి స్కూల్లో ఉన్న తన కుమార్తెను (14) ఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం ఇంటికి తలుపులు వేసి బాలిక నోట్లో బట్టలు కుక్కి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపుతానని కుమార్తెను బెదిరించాడు. ఈ దారుణమైన సంఘటన మరుసటి రోజు వెలుగులోకి రావడంతో డీఎస్పీ టీఎస్ వెంకటరమణ నిందితునిపై కంబదూరు పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. బాలికను అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

## ఆటో, బైక్ ఢీ : ఒకరి మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

**గుత్తి:** స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద గురువారం ఆటో– బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు.. గుత్తి నుంచి, గుత్తి ఆర్‌ఎస్‌కు ప్రయాణికులతో వెళుతున్న ఆటో, గుత్తి ఆర్‌ఎస్ నుంచి రాయలచెరువుకు వెళుతున్న బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న గుత్తి గౌతంపురి కాలనీకి చెందిన సుంకన్న(63), కొండయ్య, బైక్‌లో ప్రయాణిస్తున్న రాయలచెరువుకు చెందిన భాస్కర్, రవి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు క్షతగాత్రులను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సుంకన్న, భాస్కర్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలిస్తుండగా సుంకన్న మృతి చెందాడు. ఎస్‌ఐ వలిబాషు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


మృతి చెందిన సుంకన్న, తీవ్రంగా గాయపడిన భాస్కర్, రవి

## చికిత్స పొందుతూ అయ్యప్ప భక్తురాలి మృతి

**బత్తలపల్లి:** మండల పరిధిలోని కోడేకండ్ల గ్రామ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అయ్యప్ప భక్తురాలు లీలావతి(55) కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్‌ఐ హారున్‌బాషా తెలిపారు. గుత్తి మండలం తొండపాడుకు చెందిన అయ్యప్పమాలధారులు వాహనంలో శబరిమలకు వెళుతుండగా మండల పరిధిలోకి రాగానే మరో వాహనం ఢీకొని లీలావతి గాయపడిన విషయం తెలిసిందే. అనంతపురం ఆస్పత్రి, అక్కడి నుంచి కర్నూలు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు.

## భవిష్యం

**మేషం:** పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

**వృషభం:** మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



**మిథునం:** సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

**కర్కాటకం:** ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

**సింహం:** ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

**కన్య:** రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

**తుల:** ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**వృశ్చికం:** కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

**ధనుస్సు:** పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

**మకరం:** దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

**కుంభం:** ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

**మీనం:** యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

## 27 నుంచి జోన్-9, సెంట్రల్ జోన్ క్రీడా పోటీలు

**అనంతపురం సప్తగిరి సర్కిల్:** ఈ నెల 27 నుంచి జోన్–9, సెంట్రల్ జోన్ అనంతపురం డిస్ట్రిక్ట్ సెకెండరీ స్కూల్ అథ్లెటిక్స్ అసోసియేషన్ (ఏడీఎస్ఎస్ఏఏ) క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలి పారు. ఈ నెల 3 నుంచి క్రీడా పోటీలు ప్రార ంభం కావాల్సి ఉండగా జన్మభూమి కార్యక్ర మం,సంక్రాంతి సెలవులు, గణతంత్ర దినో త్సవం సంద ర్భంగా వాటిని వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. జోన్–1 నుంచి జోన్–8 వరకు క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించామని, మిగిలిన వాటిని విజయవంతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## 18 నుంచి జాతీయస్థాయి అండర్-14 అథ్లెటిక్స్ పోటీలు



రోహితనాయుడు

**అనంతపురం సప్తగిరి సర్కిల్ :** ఈ నెల 18 నుంచి 21 వరకు మహారాష్ట్రలోని రత్నగిరిలో జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరుగనున్నట్లు అండర్–14 స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. ఈ క్రీడా పోటీలకు అనంతపురం పట్టణానికి చెందిన పీ.రోహితనా యుడు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ మె ప్రస్తుతం మారుతీనగర్‌లోని నారాయణ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది.

## 6 లోపు ఎంపీఈవో పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

**అనంతపురం అగ్రికల్చర్:** ఉద్యానశాఖలో మూడో విడత భర్తీ చేయనున్న 34 ఎంపీ ఈవో పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 6 తుది గడువు అని ఆశాఖ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. ఓసీలకు 5, బీసీలకు 12 పోస్టులు, ఎస్సీలకు 6, ఎస్టీలకు 5, ఇతరుల కింద 6 పోస్టులు కేటాయించారు. నెలకు రూ.12 వేలు వేతనం ఇవ్వనున్నారు. హార్టికల్చర్, అగ్రికల్చర్ బీఎస్సీతో పాటు డిప్లొమా కోర్సులు చేసిన వారు అర్హులుగా పేర్కొన్నారు. అర్హతలు, అప్లికేషన్, మరిన్ని వివరాల కోసం www. anantapuramu. ap. gov. in అనే వెబ్ సైట్ లేదా 08554–221138 లేదా ఉద్యాన శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## మౌజన్ హత్యపై విచారణ జరిపించాలి




కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శిస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్ :** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జరిగిన మౌజన్ ఎండీ ఫరూఖ్ హత్యపై హైకోర్టు న్యాయమూర్తితో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని ముస్లిం మతపెద్దలు, నాయకులు డిమాండ్ చేశారు. హత్య కేసుపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ముస్లిం ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో సప్తగిరి సర్కిల్ నుంచి ర్యాలీగా కలెక్టరేట్ చేరుకొని గేటు ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. పట్టణ ఖాజీ ఇబ్రహీం, పాతూరు ఖాజీ అబ్దుల్ మజీద్, వైఎస్సార్‌సీపీ నియోజవకర్గ సమన్వయకర్త నదీమ్, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్, సీపీఐ జిల్లా కార్యదర్శి డి.జగదీశ్, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు సి.జాఫర్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు దాదాగాంధీ, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకుడు ఖలీకుల్లాఖాన్ పాల్గొని మాట్లాడారు. మౌజన్‌ను అతిదారుణంగా హత్య చేయడమే కాకుండా, ముస్లింల మనోభావాలు దెబ్బతీసేలా ఘటన ఉందన్నారు. హత్య కేసుపై సమగ్ర విచారణ జరపకపోతే ముస్లిం సమాజంలో అభద్రత చోటు చేసుకుంటుందన్నారు. మౌజన్ కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఇల్లు, కుటంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా వద్దకు వచ్చిన డీఆర్‌ఓ ఎస్.రఘునాథ్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్పీ మహబూబ్‌బాషా, అల్లీపీరా, ముస్కిన్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పసుపుల బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోండి

- జేసీ సోదరులకు సీనియర్ టీడీపీ నేత, బహిష్కృత కౌన్సిలర్ జయచంద్రారెడ్డి సవాల్



**తాడిపత్రి :** దమ్ముంటే జేసీ సోదరులు తమను రాజకీయంగా ఎదుర్కోవాలని టీడీపీ సీనియర్ నేత, బహిష్కృత కౌన్సి లర్ బొమ్మిరెడ్డి జయచంద్రారెడ్డి సవాల్ విసిరారు. గురువారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తాడిపత్రిలో జేసీ సోదరులు చేతకాని రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాడిపత్రిలో రాక్షసపాలన సాగుతోందని, అధికారులకు స్వేచ్ఛగా పనిచేసే స్వాతంత్ర్యం లేదన్నారు. జేసీ సోదరుల వల్ల గ్రానైట్ పరిశ్రమ ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతోందన్నారు. గ్రానైట్ పరిశ్రమల యజమానులతో 50 లక్షలు వసూలు చేశారని విమర్శించారు. తనకు ముచ్చుకోట కనుమలో ఆరు కిలోమీటర్ల మేర రోడ్డు కాం ట్రాక్టు ద్వారా రూ.కోట్లు సంపాదించుకున్నానని జేసీ వర్గాయులు ఆరోపించిన విషయంపై జయచంద్రారెడ్డి స్పందించారు.

**తాగుబోతుల సంఘానికి అధ్యక్షుడు వైస్ చైర్మన్ :** తాగుబోతుల పోటీలు నిర్వహిస్తే వైస్ చైర్మన్ జిలాన్‌బాషాకు మొదటి బహుమతి వస్తుందని కౌన్సిలర్ జయచంద్రారెడ్డి అన్నారు. రెండు రోజుల క్రితం ఎన్టీయార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన జిలాన్.. మరి కొందరు తాగుబోతులు అక్కడ జరిగిన సంఘనలు ఒక్క సారి గుర్తుకు తెచ్చుకోవాలని గుర్తు చే శారు. గత మున్సిపల్ ఎన్నికల్లో జేసీ ప్రభాకర్‌రె డ్డిపై ఫయాజ్‌బాషా పోటీ చేసినప్పుడు నీవు ఎ మ్మెల్యే జేసీకి కోవర్టుగా పనిచేయలేదా? అని జిలాన్‌బాషాను ప్రశ్నించారు.

## తిరుమల సమాచారం



తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

**గదుల వివరాలు:**

| | |
|---|---|
| ఉచిత గదులు | – ఖాళీ లేవు |
| రూ.50 గదులు | –ఖాళీ లేవు |
| రూ.100 గదులు | –ఖాళీ లేవు |
| రూ.500 గదులు | –ఖాళీ లేవు |

**సేవలు**

| | |
|---|---|
| సహస్ర దీపాలంకరణ | – ఖాళీ లేవు |
| వసంతోత్సవం | – ఖాళీ లేవు |
| ఆర్జిత బ్రహ్మోత్సవం | –ఖాళీ లేవు |
| **శుక్రవారం ప్రత్యేక సేవ :** | అభిషేకం |

## హుండీ లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**లేపాక్షి :** వీరభద్రస్వామి ఆలయంలో గురువారం మధ్యాహ్నం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రామతులసి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. నవంబరు, డిసెంబరు నెలలకు సం బంధించి హుండీని లెక్కించగా రూ. 2,12,885 ఆదాయం వచ్చిందని ఆలయం ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమానికి ఎంపీ హనోక్, ఎంపీటీసీ సభ్యులు చలపతి, చిన్న ఓబన్న, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ-కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

### అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం

31.8°/17.1°

### జాతీయం

| నగరం | గరిష్ట | కనిష్ట |
|---|---|---|
| ఢిల్లీ | 20.3 | 05.0 |
| కోల్‌కతా | 21.4 | 12.6 |
| బెంగళూరు | 28.3 | 17.0 |
| ముంబై | 30.5 | 16.4 |
| చెన్నై | 30.0 | 22.0 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ట/ కనిష్ట | పట్టణం/జిల్లా | గరిష్ట/ కనిష్ట |
|---|---|---|---|
| కడప | 32.2/18.5 | నిజామాబాద్ | 30.0/14.9 |
| ఒంగోలు | 31.9/22.2 | కరీంనగర్ | 29.6/12.5 |
| అనంతపురం | 31.8/17.1 | కాకినాడ | 29.4/20.0 |
| కర్నూలు | 31.5/19.7 | హైదరాబాద్ | 29.3/16.9 |
| మహబూబ్‌నగర్ | 31.3/18.9 | రంగారెడ్డి | 29.3/16.9 |
| నెల్లూరు | 31.1/22.8 | నల్లగొండ | 29.3/15.0 |
| చిత్తూరు | 31.1/19.3 | ఆదిలాబాద్ | 28.9/07.0 |
| తిరుపతి | 31.1/19.3 | విశాఖపట్నం | 28.8/21.5 |
| మెదక్ | 31.1/12.0 | ఏలూరు | 28.8/19.4 |
| విజయవాడ | 31.0/19.0 | రాజమండ్రి | 28.8/19.4 |
| ఖమ్మం | 30.6/14.2 | తాడేపల్లిగూడెం | 28.8/19.4 |
| వరంగల్ | 30.2/18.0 | శ్రీకాకుళం | 28.0/16.0 |
| గుంటూరు | 30.2/16.0 | విజయనగరం | 28.0/16.0 |

## బుల్లితెర

www.sakshi.com

### SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

| | |
|---|---|
| ఉ.06.30 | గుడ్ మార్నింగ్ |
| ఉ.07.30 | కేఎస్ఆర్ లైవ్ షో |
| ఉ.08.30 | న్యూస్ ఫీచర్ |
| ఉ.09.00 | రీజనల్ న్యూస్ |
| ఉ.09.30 | మ్యాగజీన్ స్టోరీ |
| ఉ.10.00 | సాక్షి న్యూస్ |
| ఉ.10.30 | న్యూస్ ఫీచర్ |
| మ.02.30 | హెల్త్ ప్లస్ |
| సా.04.30 | హ్యాపీ జర్నీ |
| సా.05.00 | స్పీడ్ న్యూస్ |
| సా.05.30 | ఉర్దూ న్యూస్ |
| రా.07.30 | పొలిటికల్ కారిడార్ |
| రా.08.00 | ఫోర్త్ ఎస్టేట్ |
| రా.09.00 | న్యూస్ 360 |
| రా.09.30 | మ్యాగజీన్ స్టోరీ |
| రా.10.30 | స్క్రీన్‌ప్లే |
| రా.11.30 | న్యూస్ ఫీచర్ |


### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్




**మూవీస్ నౌ**
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




**హెచ్‌బీవో**
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2




**స్టార్ మూవీస్**
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



**మా మూవీస్**
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు




**జీ సినిమా**
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ్ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం ఎడ్యుకేషన్- నగేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ :9010748990
అనంతపురం రూరల్- సంగప్ప : 9703878799



# సమస్యలు కోకొల్లలు



ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని ప్రశ్నిస్తున్న సీపీఐ నేతలు



లబ్ధిదారుడికి రేషన్‌కార్డును అందజేస్తున్న డిప్యూటీ మేయర్ గంపన్న, ఏసీ పగడాల కృష్ణమూర్తి

- రసాభాసగా మారుతున్న జన్మభూమి గ్రామసభలు
- సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేను నిలదీసిన సీపీఐ నేతలు

**అనంతపురం న్యూసిటీ:** నగరంలో జరుగుతున్న జన్మభూమి గ్రామసభలు రసాభాసాగా సాగుతున్నాయి. గురువారం నగరంలోని 10, 16, 27, 34, 43 డివిజన్లలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. పదో డివిజన్‌లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయించి నీటి సదుపాయం కల్పించకపోతే ఎలాగని సీపీఐ నేతలు సుధాకర్, చాంద్‌బాషా, రమణప్ప, జమీర్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని నిలదీశారు. సీపీఐ నేతలు మాట్లాడుతూ ఓపెన్ డెఫికేషన్ అంటే ఇదేనానని ప్రశ్నించారు. ఓడీఎఫ్ కోసం కృషి చేస్తున్నామని చెబుతున్నా అది మాటలకే పరిమితమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో నీటి సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఎమ్మెల్యే సూచించారు. మున్సిపల్ ఆర్డీ రవీంద్రబాబు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. 16, 34, 43 డివిజన్లలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో మేయర్ స్వరూప పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో కమిషనర్ పీవీవీఎస్ మూర్తి, డిప్యూటీ గంపన్న, అడిషినల్ కమిషనర్ పగడాల కృష్ణమూర్తి, ఏసీపీ ఇస్సాక్ అహ్మద్, కార్పొరేటర్లు గూడూరు మల్లికార్జున, దుర్గేష్, నసీమ, సరళ, బంగి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలు అందడంలేదు

**అనంతపురం రూరల్:** పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలని రాజీవ్‌కాలనీ పంచాయతీ వైఎస్సార్‌సీపీ వార్డు మెంబర్ డిమాండ్ చేశారు. గురువారం రాజీవ్‌కాలనీలో 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి 13వ వార్డు మెంబర్ రహీమ్, 7వవార్డు మెంబర్ బీజేపీ పార్టీకి చెందిన వెంకటేష్ గ్రామంలో నెలకొన్న సమస్యలనుఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో చిన్నకృష్ణారెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

### మేయర్, కార్పొరేటర్ పరస్పర ఆరోపణలు

**అనంతపురం న్యూసిటీ:** నగరంలోని 43వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో మేయర్, కార్పొరేటర్ ఒకే వేదికపై పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. మేయర్ స్వరూప సదరు డివిజన్‌లో అక్రమ పింఛన్లు ఉన్నాయని, విచారణ జరిపించి తొలగిస్తామన్నారు. అందుకు కార్పొరేటర్ దుర్గేష్ స్పందిస్తూ నాలుగుసార్లు డివిజన్ ప్రజలు తనకు పట్టం కట్టారని, ఏనాడు అవినీతి అక్రమాలకు పాల్పడలేదన్నారు. రాజకీయ దురుద్దేశ్యంతోనే మేయర్ ఆరోపణలు చేస్తున్నారన్నారు.

## రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో బ్లడ్ క్యాంప్

**అనంతపురం ఎడ్యుకేషన్:** రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు మెగా బ్లడ్ క్యాంప్ నిర్వహించారు. దాదాపు 50 యూనిట్ల రక్తాన్ని విద్యార్థులు స్వచ్ఛందంగా సేకరించారు. రక్తదానమివ్వడం మనిషి కనీస కర్తవ్యంగా భావించాలని కళాశాల చైర్మన్ డాక్టర్ పద్మనాభరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్రారెడ్డి, కళాశాల ఏఓ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం బాషా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ ప్రదానం



కబీర్ అహమ్మద్

**అనంతపురం టౌన్:** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో కబీర్ అహమ్మద్‌కు గురువారం డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆచార్య భాస్కర్‌రెడ్డి పర్యవేక్షణలో మల్టిపుల్ రోబోట్స్ కొలబరేటివ్ వర్కింగ్ ఇన్ ఇమేజ్ ప్రాసెసింగ్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ ప్రధానం చేశారు.

## మరుగుదొడ్లపై అవగాహన

**అనంతపురం రూరల్:** జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ జాగ్రఫీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు గురువారం జంగాలపల్లిలో మరుగుదొడ్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఫ్యాకల్టీ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## నేత్రదానం పోస్టర్ ఆవిష్కరణ

**అనంతపురం కల్చరల్:** నేత్రదానాన్ని ప్రోత్సహించి మరో ఇద్దరి చీకటి బతుకుల్లో వెలుగులు నింపేందుకు మానవతా మూర్తులు ముందుకు రావాలని దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. సాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి సందర్భంగా నేత్రదానానికి సంబంధించిన పోస్టర్లను గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. నిర్వాహకులు చేస్తున్న కృషిని అభినందించారు. తమ్మారెడ్డితో పాటు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, మానవతా అమరనాథరెడ్డి, తెలంగాణ రచయితల సంఘం సభ్యులు దేవేంద్ర, సాయి సంస్థ అధ్యక్షులు విజయ్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



నేత్రదానం పోస్టర్లను విడుదల చేస్తున్న తమ్మారెడ్డి తదితరులు

# తర్ల్ .. తడబాటు

- అమలులో అధికారుల నిర్లక్ష్యం
- తక్కిన జిల్లాల్లో డిసెంబర్ నుంచి బోధన.. మన జిల్లాలో ఈనెల నుంచి బోధన
- నేటికీ ముద్రణకు నోచుకోని వర్క్ బుక్కులు

| | |
|---|---|
| ప్రాథమిక పాఠశాలలు | 3,188 |
| అమలయ్యే తరగతులు | 3, 4, 5 |
| శిక్షణ ఇచ్చే సబ్జెక్టులు | తెలుగు, గణితం |
| విద్యార్థులు | 98, 019 |
| క్లస్టర్ అకడమిక్ కోఆర్డినేటర్ | 210 |
| ఖర్చు | రూ. 2 కోట్లు |



శిక్షణలో పాల్గొన్న క్లస్టర్ అకడమిక్ కో ఆర్డినేటర్లు (ఫైల్)

అనంతపురం ఎడ్యుకేషన్:

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచే క్రమంలో ప్రాథమిక పాఠశాలల్లో అమలవుతున్న టీచింగ్ అట్ రైట్ లెవల్ (తర్ల్) కార్యక్రమం చతికిల పడుతోంది. నిర్వహణ బాధ్యతను ప్రథమ్ అనే సంస్థకు అప్పగించారు. తర్ల్ ఉద్దేశ్యం మంచిదే అయితే అమలులో అనేక లోపాలు ఉండటంతో అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

## ఇదీ లక్ష్యం..

3,4,5 తరగతుల పిల్లలకు తెలుగు, గణితం సబ్జెక్టుల్లో కనీస ప్రాథమిక అంశాల పెంచేందుకు ప్రణాళిక రూపొందిస్తారు. ముందుగా ఆయా స్కూళ్లలో 'బేస్‌లైన్ టెస్ట్' నిర్వహించి అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాల స్థాయి, గణితంలో విద్యార్థులను ఏ,బీ,సీ గ్రేడులుగా విద్యార్థులను విభజిస్తారు. 'సీ' గ్రేడులో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. జిల్లాలో 'తర్ల్' కార్యక్రమం మూడేళ్లుగా అమలవుతోంది. 2015–16 సంవత్సరంలో 33 మండలాలు, 2016–17లో అన్ని మండలాలు, ఈ ఏడాది అన్ని మండలాల్లో అమలు చేస్తున్నారు. తొలి సంవత్సరం రూ. 90 లక్షలు, గతేడాది రూ. 1.80 కోట్లు, ఈసారి రూ. 2 కోట్లు కేటాయించారు.

## రెండు రోజుల నుంచి ప్రారంభమైన బోధన

ప్రథమ్ సంస్థ నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం తర్ల్ కార్యక్రమం విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి (పాఠశాలలు పునఃప్రారంభం) నుంచి ముగిసేదాకా అమలు చేయాలి. కానీ ఈ విధంగా ఏ సంవత్సరమూ అమలు కాలేదు. క్లస్టర్ అకడమిక్ కోఆర్డినేటర్ల (సీఏసీ)కు శిక్షణ పూర్తయి, వారు క్షేత్రస్థాయిలో 21 రోజుల పాటు పర్యటించి ప్రాక్టీస్ చేసి, ఆ తర్వాత మండలస్థాయిలో ఐదు రోజుల పాటు ఆయా స్కూళ్ల టీచర్లకు శిక్షణ, సమ్మిటివ్ పరీక్షలు ఇలా ఈ తతంగం ముగిసి పాఠశాలల్లో భోదన ప్రారంభమయ్యే నాటికి పుణ్యకాలం కాస్త పూర్తయింది. సెలవులు, పరీక్షలు అన్నీ పోతే పనిదినాలు ఎన్ని ఉంటాయో...ఈ కార్యక్రమం పిల్లలకు ఏ మేరకు ఉపయోగపడుతుందో అధికారులకే తెలియాలి.

## వలంటీర్ల నియామకాల్లోనూ అదే తీరు

సీఏసీలుగా తీసుకున్న టీచర్ల స్థానాల్లో వలంటీర్లను నియమిస్తామని ప్రకటించినా ఇప్పటిదాకా పట్టించుకోలేదు. ఆయా స్కూళ్లలో చదువు కుంటుపడే ప్రమాదం ఏర్పడింది. దీనిపై ఆయా పాఠశాలల టీచర్లతో పాటు ఉపాధ్యాయ సంఘాలు రోజూ అధికారులకు విన్నవిస్తున్నా అధికారులు నిర్లక్ష్యం వీడడంలేదు.

## ముద్రణకు నోచుకోని వర్క్ బుక్కులు

ఉపాధ్యాయులు బోధించిన అంశాలను నోట్ చేసుకునే క్రమంలో విద్యార్థులకు వర్క్‌బుక్కులు ఇవ్వాల్సి ఉంది. కానీ ఇప్పటిదాకా ముద్రణకే నోచుకోలేదు. అలాగే టీచర్లకు బోధనా పరికరాలు (పిల్లలకు సులభంగా అర్థమయ్యేందుకు ఉపయోగించే వస్తువులు) కూడా సరఫరా కాలేదు.

### బడ్జెట్ రావడం ఆలస్యమైంది



తర్ల్ కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వం నుంచి బడ్జెట్ రావడం ఆలస్యమైంది. విద్యార్థులకు సరఫరా చేయాల్సిన నోట్‌బుక్కుల ముద్రణకు టెండర్లు ఆహ్వానించాం. పాఠశాలల్లో బోధన ప్రారంభమైంది. మెటీరియల్ ఉపయోగం లేకుండా బోధించే అంశాలపై ముందుగా ప్రణాళిక రూపొందించాం.
– సుబ్రమణ్యం, ఎస్‌ఎస్‌ఏ పీఓ

### డీఈఓ ఏమంటున్నారంటే...



సీఏసీలుగా నియమించే విషయంలో టీచర్లను విద్యాశాఖ ఎంపిక చేసింది. ఇద్దరు, ముగ్గురు టీచర్ల ఉన్నా చాలా స్కూళ్లలో సమస్య ఉంది. అక్కడి పిల్లలకు ఆటంకం కలగకుండా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారిదే. కానీ డీఈఓ జనార్ధనాచార్యులు మాత్రం ఓసారి అదంతా ఎస్‌ఎస్‌ఏ వారే చూసుకోవాలని, మరోసారి చూద్దాం చూద్దామంటూ మాట దాట వేశారు. –జనార్ధనాచార్యులు

## సాంకేతిక టెక్నాలజీ ఎంతో అవసరం



టెక్నికల్ ఫెస్టివల్‌లో ప్రాజెక్ట్‌లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**బుక్కరాయసముద్రం:** ఇంజినీరింగ్ చదవుతున్న విద్యార్థులకు చదువులతో పాటు సాంకేతిక టెక్నాలజీ కూడా ఎంతో అవసరమని ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అనంతపురం జేఎన్టీయూ సూచనల మేరకు జిల్లాస్థాయి టెక్నికల్ ఫెస్టివల్–2018ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు చదువులతో పాటు సాంకేతికతపై కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ ఫెస్టివల్‌కు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 300 మందికి పైగా విద్యార్థులు, వారి గైడ్స్‌తో పాటు 97 ప్రాజెక్ట్ నమూనాలను ప్రదర్శించారు. జేఎన్టీయూకు చెందిన ప్రొఫెసర్లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్‌లను పరిశీలించారు. 10 ఉత్తమ నమూనాలను గుర్తించి వారిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అనంతరం వారిని ప్రొఫెసర్లతో పాటు ఎస్ఆర్ఐటీ యాజమాన్యం అభినందించడంతో పాటు ప్రసంశాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

## తప్పుల తడకగా 'యూడైస్'

**అనంతపురం ఎడ్యుకేషన్:** 2017–18 విద్యా సంవత్సరానికి సంబంధించి యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ సిస్టం (యూడైస్) జాబితా నమోదు తప్పుల తడకగా మారింది. ఆయా స్కూళ్లకు సంబంధించిన వివరాలను ప్రధానోపాధ్యాయులు యూడైస్ ఫారాల్లో భర్తీ చేసి సంబంధిత కాంప్లెక్స్ హెచ్‌ఎం, సంబంధిత సీఆర్పీతో పరిశీలన చేయించిన తర్వాత ఎమ్మార్సీలకు పంపాలి. అయితే జిల్లాలో దాదాపు ఏ మండలంలోనూ ఈ విధంగా జరగడం లేదు. కేవలం హెచ్‌ఎం అరకొర వివరాలతో యూడైస్ ఫారాలను ఎమ్మార్సీలకు పంపుతున్నారు. అక్కడి సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేయాలంటే వివిధ వివరాలు ఉండటం లేదు. వాటిని పరిశీలించి తిరిగి ఆయా స్కూళ్ల హెచ్‌ఎంలతో మాట్లాడి వివరాలు నమోదు చేయాలంటే బాగా సమయం పడుతోంది.

**సిబ్బందికి షోకాజ్ నోటీసులు**

యూడైస్ నమోదు చేయించడంలో ఎస్‌ఎస్‌ఏ అధికారులు చేసిన తప్పిదానికి ఎమ్మార్సీ సిబ్బందిని బలి చేశారు. తక్కిన జిల్లాలో ముందుగా ప్రారంభమైనా ఈ కార్యక్రమం మన జిల్లాలో ఆలస్యంగా ప్రారంభమైంది. దీనికితోడు విద్యాశాఖ, ఎస్‌ఎస్‌ఏలో వివిధ పనులన్నీ ఎమ్మార్సీ సిబ్బందితోనే చేయిస్తున్నారు. యూడైస్ నమోదులో ఆలస్యమైందనే కారణంతో పది మండలాల ఎమ్మార్సీ సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తప్పుల తడకగా వివరాలు నమోదుకు కారణమైన హెచ్‌ఎంలు, పట్టించుకోని అధికారులను వదిలి తమపై చర్యలు తీసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అత్యంత ప్రాధాన్యత కల్గిన 'యూడైస్' నమోదులో వివరాలు పక్కాగా ఉండేలా చూడాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఆర్పీఎస్ నాయకులు

**అనంతపురం న్యూటౌన్:** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బహుజనుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయంటూ ఆర్పీఎస్ అధ్యక్షులు నాగరాజు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ గురువారం రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులు కేంద్ర మంత్రుల దిష్టిబొమ్మలను స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద దహనం చేశారు. కార్యక్రమంలో చక్రధర యాదవ్, బాలరాజు, సుధాకర యాదవ్, రాంమోహన్, వశికేరి రమేష్, సాకే సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనంత వెంకటరెడ్డి వర్ధంతి

అనంతపురం: మాజీ ఎంపీ అనంత వెంకటరెడ్డి 18వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వద్దనున్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తామని అనంతపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నదీమ్ అహ్మద్ తెలిపారు. అనంతరం బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న వెంకటరెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పించనున్నట్లు చెప్పారు.

## సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- ఎమెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి

**అనంతపురం అర్బన్:** డాక్టర్ ఆఫ్ ఫార్మసీ (ఫార్మ్–డి) పట్టభద్రుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట ఫార్మ్–డి పట్టభద్రులు చేపట్టిన నివరధిక ఆందోళనకు గురువారం ఎమ్మెల్సీ హాజరై సంఘీభావం తెలిపారు. లక్షల రూపాయలు వెచ్చించి ఆరేళ్ల పాటు చదివి పట్టభద్రులుగా ఎన్నో ఆశలతో బయటికి వస్తే కనీసం ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి ఉండటం దారుణమని వెన్నపూస గోపాల్‌రెడ్డి అన్నారు. వీరి సమస్యను ప్రభుత్వం తక్షణం పరిష్కరించి వారిస్థాయికి తగ్గ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫార్మ్–డి పట్టభద్రుల నిరవధిక ఆందోళనకు వైఎస్సార్‌సీపీ అనంతపురం నియోజవకర్గ సమన్వయకర్త నదీం అహమ్మద్ కూడా హాజరై సంఘీభావం ప్రకటించారు. అంతకు ముందు ఫార్మ్–డి విద్యార్థులు నల్ల దుస్తులు ధరించి మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం తమకు న్యాయం చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు.




నిరసన తెలుపుతున్న ఫార్మ్-డి పట్టభద్రులు

## నెల్లూరులో రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్

**అనంతపురం ఎడ్యుకేషన్:** 45వ జవహర్‌లాల్ నెహ్రూ సైన్స్, మ్యాథ్స్ పర్యావరణ ఎగ్జిబిషన్–2018 రాష్ట్రస్థాయి ప్రదర్శన నెల్లూరులో ప్రారంభమైంది. బుధవారం ప్రారంభమైన ఈ ప్రదర్శన శుక్రవారంతో ముగియనుంది. జిల్లా నుంచి 12 మంది విద్యార్థుల నమూనాలు, ఆరుగురు ఉపాధ్యాయుల నమూనాలు ప్రదర్శిస్తున్నారు. బహుళార్థ సాధక కత్తిరింపు యంత్రం, ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ ద్వారా పాఠ్యాంశాల బోధన, సమీకృత వ్యవసాయం, ఆహార భద్రత, స్మార్ట్ గ్యారేజ్ మానిటరింగ్ సిస్టమ్, స్మార్ట్ విలేజ్, స్వచ్ఛ మరుగుదొడ్లు, తదితర నమూనాలు ప్రదర్శనలో ఉంచారు.

ఈ చిత్రంలో కన్పిస్తున్నది ఓ బేకరీ. ఈ దుకాణం ఏర్పాటు చేసుకోవడానికి నిర్వాహకుడు ఒక సామిల్ (కట్టెలడిపో) యజమానికి రూ.3 లక్షలు అడ్వాన్సు ఇచ్చి, ప్రతి నెలా రూ.6 వేలు బాడుగ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాడు. అయితే గవిమఠం అధికారుల నుంచి ఎలాంటి అనుమతి లేదు. ఇలాంటివే మరికొన్ని దుకాణాలు అక్కడ ఉన్నాయి. ఓ సామిల్ యజమాని ఈస్థలం తమదే అంటూ దీని నుంచి వచ్చే బాడుగలు అనుభవిస్తున్నాడు. ఆలస్యంగా మేల్కొన్న గవిమఠం అధికారులు ఆ స్థలం ఖాళీ చేయాలంటూ దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేశారు. – ఉరవకొండ



మఠం స్థలంలో ఏర్పాటు చేసిన బెంగళూరు బేకరీ

# గలీజులు

## చంద్రమౌళీశ్వరుడికే శఠగోపం

- గవిమఠం స్థలాల్లో అనుమతి లేని వ్యాపార సముదాయాలు
- అమాయకుల నుంచి రూ.లక్షల్లో వసూలు చేస్తున్న అక్రమార్కులు
- ఆలస్యంగా మేల్కొన్న గవిమఠం అధికారులు
- ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేసిన వైనం


ఉరవకొండ గవిమఠం

ఉరవకొండ పేరు చెప్పగానే గుర్తుకొచ్చేది ప్రసిద్ధిగాంచిన గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి ఆలయం. ఈ మఠానికి ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల్లో కోట్లాది రూపాయలు విలువ చేసే భూములున్నాయి. ప్రతి నెలా లీజుకు ఇచ్చిన వ్యాపార సముదాయల నుంచి రూ.కోటికి పైగా మఠానికి బాడుగలు వస్తాయి. అయితే గత కొంతకాలంగా కొందరు అక్రమార్కులు దేవుడికే శఠగోపం పెడుతున్నారు. ఉరవకొండంలోని పట్టణ నడిబొడ్డున విశాలమైన వ్యాపారాలకు అనుకూలమైన స్థలం ఉండటంతో అక్రమార్కులు కన్ను దానిపై పడింది. మఠం స్థలాన్ని రాజకీయ పార్టీ నేతల సిఫారసులతో లీజుకు తీసుకోవడం.. అక్కడే పక్కా వ్యాపార సముదాయలు కట్టడం.. దాన్ని సబ్‌లీజులకు ఇతరులకు ఇచ్చి రూ.లక్షలు దోచేస్తున్నారు.

### అనుమతి లేకుండా దుకాణాల ఏర్పాటు

పట్టణంలోని గుంతకల్లు రోడ్డు వద్ద 475 ఏ1 సర్వే నంబర్‌లో దాదాపు 11 షాపులను అక్కడే ఉన్న కట్టెల డిపో యజమాని 'ఈ స్థలం నాదే.. ఇక్కడ షాపులు ఎర్పాటు చేసుకోండి అంటూ పలువురికి అనుమతి ఇచ్చాడు. ఏమీ తెలియని అమాయకులైన వ్యాపారులు.. అతడి మాటలు నమ్మి అడ్వాన్సు రూపంలో రూ.15లక్షల వరకు ముట్టచెప్పారు. ప్రతి నెలా రూ.5,000 నుంచి రూ.6,000 వరకు బాడుగలు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. ఇంత జరుగుతున్నా కొన్ని నెలల తరువాత గవిమఠం అధికారులు మేల్కొని పోలీసుల సహకారంతో వాటిని ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు. ఎన్నో ఏళ్లుగా తాము ఇక్కడే వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నామని, ఉన్నఫలంగా ఖాళీ చేయమంటే తాము రోడ్డున పడుతామని అక్కడున్న వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు అధికారులు ప్రత్యామ్నాయం చూపాలని వారు కోరుతున్నారు.

### పది రోజుల్లో ఖాళీ చేయకపోతే చర్యలు తీసుకుంటాం

అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన 11 షాపులను వెంటనే ఖాళీ చేయాలంటూ ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. మఠం స్థలాల్లో లీజు అనుమతి పొందాలంటే తప్పని సరిగా రసీదు పొందాలి. రసీదు పొందని దుకాణాలు మొత్తం తొలగిస్తాం. ఖాళీ చేయించడానికి పోలీసుల సహకారం కూడా తీసుకుంటున్నాం.

– వెంకటేశ్వర్లు, గవిమఠం సహాయ కమిషనర్, ఉరవకొండ

## తాడిపత్రిపై ప్రత్యేక దృష్టి


మాట్లాడుతున్న ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి

**తాడిపత్రి:** తాడిపత్రిలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి అన్నారు. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఆయన గురువారం పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన తాడిపత్రిలో ఇటీవల వరుసగా చోటు చేసుకుంటున్న సంఘటనలపై సీఐలతో ఆరా తీశారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల తాడిపత్రిలో జరుగుతున్న సంఘటనలు సిబ్బంది ద్వారా, పత్రికల ద్వారా తెలుసుకున్నాననానరు. తాడిపత్రిలో మట్కా, పేకాట నిర్వాహకులపై నిఘా ఉంచామని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపుతున్నామన్నారు. సమావేశంలో సీఐలు భాస్కర్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, ఎస్‌ఐలు రాఘవరెడ్డి, శ్రీధర్, శివప్ప సిబ్బంది పాల్గొన్నారు.



# నిరసనల భూమి


గార్లదిన్నె: పెనకచర్ల డ్యాం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ప్రజలెవరూ రాకపోవడంతో విద్యార్థులను పిలిపించి కూర్చోబెట్టిన దృశ్యం

- జన్మభూమిలో సమస్యలపై నిలదీతలు
- ప్రభుత్వ తీరుని ఎండగట్టిన రైతులు

**అనంతపురం అర్బన్:** జన్మభూమి గ్రామసభల్లో ప్రభుత్వానికి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రులు, ప్రజాప్రతినిధులు చెబుతున్న మాటలను ప్రజలు కొట్టిపారేస్తున్నారు. సమస్యలు పరిష్కారం కాక తాము తిరుగుతుంటే పరిష్కారమయ్యాయని ఎలా చెబుతారంటూ ప్రజాప్రతినిధుల ఎదటనే ప్రభుత్వ తీరుని ఎండగడుతున్నారు. గురువారం జరిగిన మూడో రోజు జన్మభూమి కార్యక్రమంలో కొన్ని చోట్ల అధికార పార్టీకి చెందిన కార్యకర్తలే అధికారులను నిలదీశారు. ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా కోసం అధికారులను రైతులు నిలదీస్తే... పక్కగా గృహాలు, పింఛన్లు, రేషన్ కార్డుల కోసం ప్రజలు నిలదీశారు.

### సొంత స్థలం ఉంటనే ఇల్లు

సొంత స్థలం ఉంటేనే ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి కాలవ శ్రీనివాసులు చెప్పడంతో ప్రజలు కంగుతిన్నారు. రాయదుర్గం మునిసిపాలిటీ 10వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో గోపాల్ అనే వ్యక్తి ఇల్లు లేదు సార్..మంజూరు చేయండని మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి మాట్లాడుతూ సొంత స్థలం ఉంటేనే ఇల్లు మంజూరు చేస్తాం అని ఖరాఖండిగా చెప్పడంతో ప్రజలు అసంతృప్తికి గురయ్యారు.

- తమకు ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా రావడం లేదని కూడేరు మండలం ముద్దలాపురంలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్సీ చిఫ్‌విప్ పయ్యావుల కేశవ్ ఎదుటే ప్రభుత్వ తీరును రైతులు ఎండగట్టారు. దీంతో అధికారులు తూతూమంత్రంగా సభను ముగించారు.
- గార్లదిన్నె మండలం పెనకచర్ల డ్యాం గ్రామంలో నిర్వహించిన సభకు ఎమ్మెల్యే యామినీబాల హాజరయ్యారు. అయితే ప్రజలు ఎవరూ రాకపోవడంతో విద్యార్థులను జన్మభూమి సభకు అధికారులు రప్పించి కార్యక్రమాన్ని మమ అనిపించారు.
- వజ్రకరూరు మండలం కమలపాడు గ్రామంలో జరిగిన సభలో ఎన్టీఆర్ గృహాలపై టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. విడపనకల్లు మండలం మళాపురం జన్మభూమిలో ఎన్టీఆర్ గృహాలు, ఫింఛన్ల కోసం అధికారులను గ్రామస్తులు నిలదీశారు. ఉరవకొండ రూరల్ మండలం మోపిడి గ్రామ సభలో పేదలకు పింఛన్ల ఇవ్వరా అంటూ ఎంపీడీఓని వైఎస్సార్‌సీపీ నాయకులు నిలదీశారు.
- పథకాలన్నీ టీడీపీ కార్యకర్తలకే ఇస్తున్నారంటూ శెట్టూరు మండలం చెర్లోపల్లిలో ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరిని వైఎస్సార్‌సీపీ నాయకులు మహలింగ, మహదేవ, కాంగ్రెస్ నాయకులు కరీమ్ నిలదీశారు. సమాధానం చెప్పలేక సభ మధ్యలోంచే ఎమ్మెల్యే వెళ్లిపోయారు.
- బ్రహ్మసముద్రం పిల్లలపల్లిలో జరిగిన జన్మభూమిలో మరుగుదొడ్ల బిల్లులు ఇవ్వలేదని, తాగునీటి సమస్య పరిష్కరించలేదని నోడల్ అధికారి పక్కీరప్పను గ్రామస్తులు నిలదీశారు. అలాగే మరుగుదొడ్ల బిల్లులు ఇవ్వాలంటూ లేపాక్షి మండలం కోడిపల్లిలో అధికారులను ప్రజలు నిలదీశారు.

### ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేదు

**కదిరి అర్బన్:** ఈ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేదనీ, అందువల్లే బిల్లులు వెంటనే చెల్లిస్తామంటున్నా మరుగుదొడ్లు కట్టుకునేందుకు ప్రజలెవరూ ముందుకు రావడం లేదని అధికార పార్టీ మద్దతుదారుడైన పట్నం గ్రామ సర్పంచ్ మహేష్ జన్మభూమి సభలోనే సర్కారు తీరును ఎండగట్టారు. గురువారం పట్నం గ్రామంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. సభలో ఉన్న తహశీల్దార్ పీవీ రమణ, స్పెషల్ ఆఫీసర్ భరత్‌కుమార్, ఎంపీపీ లలితమ్మ, మండల స్పెషలాఫీసర్ ఆనంద్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆదినారాయణ తదితరులులు ఆయనకు సమాధానం చెప్పలేక మిన్నకుండిపోయారు.

### సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలు

**సోమందేపల్లి:** మండంలోని కేతగానిచెరువు గ్రామంలో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో అర్జీ ఇవ్వడానికి వచ్చిన గంగమ్మ (70) అనే వృద్ధురాలు సొమ్మసిల్లి పడిపోయింది. మూడేళ్ల కిందట భర్త తిమ్మయ్య మృతి చెండడంతో ఒంటరిగా జీవిస్తోంది. దీంతో ఫింఛన్ కోసం కార్యక్రమానికి వచ్చి.. సభా ప్రాంగణంలోనే కుప్పకూలింది. అక్కడే ఉన్న స్థానిక వైద్యులు ఆమెకు ప్రథమ చికిత్స చేసినా కోలుకోలేదు. దీంతో ఆమెను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇంత జరిగినా ఆమెకు పింఛన్ మంజూరు చేస్తున్నట్లు జన్మభూమిలో ప్రకటించకపోవడం విశేషం.

ప్రజా సంకల్ప యాత్ర



## ఆశీర్వచనం


కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..


ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు


జగనన్నకు ఆశీర్వచనాలు

## కొండంత భరోసా


కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

## హాయ్ అన్నా


అన్నతో కరచాలనం చేయాలని..


ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు


ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..


నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



# నవ వసంతం


అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో
జగనన్నతో చెల్లెమ్మలు


ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు ని


పెద్దూరులో జననేతతో కలిసి నడుస్తున్న ముస్లి





...డొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..



...యోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..

*చెల్లెమ్మ ముఖంలో సంతోషం*

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.

*మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం*

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవ రిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..

*జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం*

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.



• నీవెంటే

...ం



• కోలాహలం

పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

## దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

Praja Sankalpa Yaatra



## హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

## మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

## సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

## ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

## 'గుండె'నిండా ప్రేమతో..






'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం




# ఉద్యాన తోటలకు మల్చింగ్‌తో మేలు

• శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ ఎస్. చంద్రశేఖర్‌గుప్తా





మల్చింగ్ ద్వారా కర్బూజా సాగు, చీనీ తోటల్లో ఇలా, దానిమ్మ తోటల్లో మల్చింగ్

**అనంతపురం అగ్రికల్చర్ :** పండ్లు, కూరగాయలు లాంటి ఉద్యాన తోటల్లో ప్లాస్టింగ్ మల్చింగ్ (ఆచ్ఛాదనం) వాడకం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని స్థానిక ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ ఎస్.చంద్రశేఖరగుప్తా తెలిపారు. తక్కువ వర్షాలు, భూగర్భజలాలు అడుగంటిపోయి వేసవిలో బెట్ట పరిస్థితులు ఏర్పడే 'అనంత' లాంటి జిల్లాలలో రైతులు మల్చింగ్ వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. ఉద్యానశాఖ మల్చింగ్‌కు రాయితీ ఇస్తున్నందున సద్వినియోగం చేసుకుని నీరు, ఎరువులు, క్రిమిసంహారక మందులు ఆదా, కలుపు నివారణ ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు.

## మల్చింగ్ విధానం ఇలా..

మొక్కల చుట్టూ ఉండే వేళ్ల భాగాన్ని ఏదైనా పదార్థంతో కప్పి ఉంచే ప్రక్రియను మల్చింగ్ అంటారు. పాత కాలంలో వరిపొట్టు, వేరుశనగ పొట్టు, రంపపు పొట్టు, చెరకు పిప్పి, ఎండిన ఆకులు, చిన్నపాటి గులకరాళ్లు వాటిని వాడేవారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం, యాజమాన్య పద్ధతులలో భాగంగా వాటి స్థానంలో ఇప్పుడు ప్లాస్టిక్ షీట్‌తో మల్చింగ్ వచ్చింది. తేలికగా ఉండి ఎక్కువ రోజులు మన్నిక కలిగి తక్కువ ధరకు లభిస్తుండం, ఇటీవల కాలంలో వాటి నిర్వహణపై రైతులలో అవగాహన పెరగడం వల్ల రోజురోజుకు మల్చింగ్‌కు ప్రాధాన్యత పెరుగుతోంది.

## ప్రయోజనం ఇదీ

మల్చింగ్ షీటు వేయడం వల్ల మొక్క చుట్టూ భూమిలో ఉండే తేమను ఆవిరి కాకుండా కాపాడుతుంది. పండ్లు, కూరగాయల పంటలను బట్టి మామూలు కన్నా 30 నుంచి 40 శాతం నీటిని ఆదా చేసుకోవచ్చు. సూర్యరశ్మి నేరుగా కలుపు మొక్కలకు సోకకుండా చేయడం వల్ల కిరణజన్య సంయోగ క్రియ జరగక సుమారు 85 శాతం వరకు కలుపు సమస్య తగ్గిపోతుంది. వర్షపు నీరు నేరుగా భూమిపై పడకుండా నివారించడం వల్ల మట్టికోతను నివారించి భూసారాన్ని తగ్గకుండా కాపాడుకోవచ్చు. మొక్క చుట్టూ సూక్ష్మ వాతావరణ పరిస్థితులను కలుగజేస్తూ నేల ఉష్ణోగ్రత నియంత్రిస్తుంది. తద్వారా నేలలో ఉండే సూక్ష్మజీవుల చర్య అధికమై నేల నిర్మాణాన్ని వృద్ధి చేస్తూ మొక్కలకు అవసరమైన పోషకాలు అందేలా చేస్తుంది.

## కలుపు ఉండదు

నేలలో వేసిన ఎరువులు, భూమి లోపలి పొరలోకి వెళ్లకుండా నివారించడం వల్ల కలుపు నివారణ జరిగి క్రిమిసంహారక మందులు అవసరాన్ని తగ్గిస్తుంది. మొక్కలకు వాటి జీవిత కాలమంతా సూక్ష్మవాతావరణ పరిస్థితులు కలగడం వల్ల పంట ఏపుగా పెరిగి మంచి నాణ్యతతో కూడిన అధిక దిగుబడులు పొందవచ్చు. భూమిలో ఎల్లప్పుడూ తేమ నిల్వ ఉండటం వల్ల నేల గుల్లాబారి వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుంది.

## ఉద్యాన పంటలకు మేలు

చీనీ, నిమ్మ, మామిడి, జామ, సపోట, దానిమ్మ, కర్బూజా, కళింగర, దోస, దానిమ్మతో పాటు కూరగాయల పంటలైన టమాటా, వంగ, మిరప, వ్యవసాయ పంటల్లో కూడా మల్చింగ్ వాడొచ్చు. ప్లాస్టిక్ షీట్లు నలుపు, తెలుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ, పసుపుపచ్చ, వెండిరంగుతో పాటు రెండువైపులా వేర్వేరు రంగులు ఉన్నవి లభిస్తాయి. పంటలను బట్టి కాలాలను బట్టి షీట్లు వాడుకోవచ్చు.

# రెండోసారి కాటా వేయడాన్ని నిరసిస్తూ ధర్నా



మార్కెట్ యార్డులో ఆందోళన చేస్తున్న రైతులు

**గుత్తి :** స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన వేరుశనగ కొనుగోలు కేంద్రంలో రెండోసారి వేరుశనగను కాటా(తూకం) వేయడాన్ని వ్యతిరేకిస్తూ అన్నదాతలు గురువారం ధర్నా చేపట్టారు. మండలంలోని గొందిపల్లి, తొండపాడు, కొత్తపేట, కొత్తపల్లి తదితర గ్రామాల రైతులు సుమారు 20 రోజుల క్రితం వేరుశనగ కాయలను తూకం వేయించారు. అప్పటి నుంచి ట్రాన్స్‌పోర్ట్(రవాణా) చేయకుండా అక్కడే డంప్ చేయించారు. వాటికి కాపలాగా రైతులే ఉండాలనే నిబంధన పెట్టారు. దీంతో సుమారు 20 రోజుల నుంచి రైతులు వేరుశనగకు కాపలాగా ఉన్నారు. గురువారం వేరుశనగ తీసుకుపోవడానికి లారీలు వచ్చాయి. ఆయిల్‌ఫెడ్ అధికారులు గతంలో తూకం వేసిన వేరుశనగ కాయలను రెండోసారి తూకం వేయాలని చెప్పారు. దీంతో రైతులు ఆయిల్‌ఫెడ్ అధికారులతో వాగ్వాదానికి దిగారు. అయితే రెండోసారి తూకం వేయాల్సిందేనని ఆయిల్‌ఫెడ్ అధికారులు పట్టుపట్టారు. చేసేది లేక కొందరు రైతులు రెండో సారి తూకం వేయించారు. బస్తాకు 100 గ్రాముల నుంచి 200 గ్రాముల వరకు తక్కువ వచ్చాయి. అయితే బస్తాకు 500 గ్రాములు తక్కువ వచ్చినట్లు ఆయిల్‌ఫెడ్ అధికారులు నమోదు చేశారు. దీంతో అన్నదాతలు ఆగ్రహించి ధర్నా చేపట్టారు. గొందిపల్లి, తొండపాడు, కొత్తపేట గ్రామాల రైతులు నారాయణరెడ్డి, ఆదినారాయణ, పెద్దకుళ్లాయప్ప, సూర్యుడు, మధు, వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ సుమారు నెల రోజులుగా మార్కెట్‌యార్డులో పడిగాపులు కాస్తున్నామన్నారు. 20 రోజుల క్రితం ఆయిల్‌ఫెడ్ అధికారులు తూకాలు వేసుకున్నారన్నారు. అయితే వాటిని రవాణా చేయకుండా ఉంచారన్నారు. అయితే ఇప్పుడు మరోసారి తూకం వేయాలని అధికారులు చెప్తుండడంతో చేసేదిలేక రైతులు ఆందోళనకు దిగారు.

# కొనసాగిన చలితీవ్రత

**అనంతపురం అగ్రికల్చర్ :** చలితీవ్రత మోస్తరుగా కొనసాగుతోంది. గురువారం మడకశిరలో 12.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. అగళి 12.5 డిగ్రీలు, తనకల్లు 12.9 డిగ్రీలు, రొద్దం 13.4 డిగ్రీలు, బెళుగుప్ప 13.7 డిగ్రీలు ఉండగా మిగతా మండలాల్లో కనిష్టం 14 నుంచి 18 డిగ్రీలు, గరిష్ట ఉష్ణోగ్రతలు 30 నుంచి 32 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. గాలిలో తేమ ఉదయం 75 నుంచి 90, మధ్యాహ్నం 28 నుంచి 40 శాతం మధ్య రికార్డయింది. ఆగ్నేయ గాలులు గంటకు 4 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో వీచాయి.

# కుడి కాలువకు భారీగా గండి



కుడికాలువకు 27వ కి.మీ. వద్ద గడ్డి కొట్టడంతో భారీగా వృథాగా పారుతున్న నీరు

**కూడేరు :** మండలంలోని పీఏబీఆర్ డ్యాం నుంచి ధర్మవరం కుడి కాలువకు డిసెంబర్ 30న అధికారులు నీటిని విడుదల చేశారు. కూడేరు మండల పరిధిలోని 27వ కిలో మీటర్ వద్ద బుధవారం రాత్రి కుడికాలువ సైడ్ వాల్‌కు కొందరు వ్యక్తులు గండి కొట్టారు. దీంతో పెద్ద ఎత్తున నీరు గండి పడిన చోట నుంచి వృథాగా బయటకు పోతోంది. గండి కొట్టిన ప్రాంతాన్ని అధికారులు గురువారం పరిశీలించారు. గార్లదిన్నె మండల పరిధిలోని ముకుందాపురానికి చెందిన వ్యక్తులే గండి కొట్టి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. పోలీసులు గస్తీ ఉన్నా కుడికాలువకు పెద్ద ఎత్తున గండికొట్టడం విశేషం. కుడి కాలువ గుండా చెరువులకు నీరు చేరేందుకు ప్రజలు , రైతులు సహకరించాలని, గండి కొట్టవద్దని అధికారులు కోరారు.

# అధికార పార్టీ ఎమ్మెల్యేలపై ఏసీబీకి ఫిర్యాదు

**గుంతకల్లు :** అధికార పార్టీ ఎమ్మెల్యేలు జితేంద్రగౌడ్, గోనుగుంట్ల సూర్యనారాయణపై కాంట్రాక్టర్ శ్రీరామ్ చౌదరి భార్య నాగమణి ఏసీబీ అధికారులకు గురువారం ఫిర్యాదు చేశారు. గుంతకల్లు , ధర్మవరం రైల్వే స్టేషన్లలో రైల్వే రన్నింగ్ రూమ్స్ నిర్మించేందుకు కాంట్రాక్టు పొందిన ఎస్కే ఎంటర్ ప్రైజెస్ వారికి రూ. 38, 68,000 లక్షలను చెల్లించి గుంతకల్లుకు చెందిన శ్రీరామ్ చౌదరి అనే వ్యక్తి సబ్ కాంట్రాక్టును పొందాడు. ఈమేరకు అతను పనులు ప్రారంభించగా ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ , గుంతకల్లు ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పనులను అడ్డుకున్నారు. ధర్మవరం ఎమ్మెల్యే స్కార్పియో వాహనాన్ని డిమాండ్ చేయగా, జితేంద్ర గౌడ్ రూ.5 లక్షలు డిమాండ్ చేశాడు. గత్యంతరంలేక శ్రీరామ్ చౌదరి భార్య నగలను బ్యాంకులో తాకట్టు పెట్టి మరీ మహిళ పేరున స్కార్పియో వాహనాన్ని, జితేంద్రగౌడ్ సోదరుడి కుమారుడు అనిల్ గౌడ్‌కు రూ.5 లక్షలు ముట్టజెప్పారు. అనంతరం నిర్మాణ పనులు ప్రారంభించిన కొద్ది రోజులకే మరోసారి సదరు నేతలు మరికొంత డబ్బు ముట్టజెప్పాలంటూ బెదిరింపులకు దిగడంతో ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సబ్ కాంట్రాక్టర్ శ్రీరామ్ చౌదరి భార్య నాగమణి తెలిపారు.

# హంద్రీ-నీవా కాలువపై ఉద్రిక్తత



కోర్టు ఆర్డర్ కాపీని రైతులకు చూపుతున్న అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేశ్వర్

• పరిహారం విషయంలో కోర్టును ఆశ్రయించిన రైతులు
• పనులు కొనసాగింపుపై కోర్టు ఆర్డర్స్ ఉన్నాయన్న అసిస్టెంట్ కలెక్టర్

**పుట్టపర్తి అర్బన్ :** పుట్టపర్తి సమీపంలోని హంద్రీ-నీవా 9వ ప్యాకేజీలో పనులు చేపట్టడంపై మరోమారు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెద్దకమ్మవారిపల్లికి చెందిన పలువురు రైతులకు చెందిన సుమారు 14 ఎకరాల భూమి హంద్రీనీవా కాలువ 9 ప్యాకేజీలో ఉన్నాయి. గత రెండేళ్ల నుంచి పరిహారం విషయంలో న్యాయం జరగలేదని రైతులుకోర్టును ఆశ్రయించారు. రైతుల పక్కనే ఉన్న పొలానికి ఎకరాకు రూ.కోటిన్నర చెల్లించిన ప్రభుత్వం.. తమకు మాత్రం రూ.23 లక్షలే చెల్లిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎంతో కాలంగా టీడీపీని నమ్ముకొని ఉన్నా చంద్రబాబు గానీ, ఎమ్మెల్యే పల్లె గానీ తమకు న్యాయం చేయలేదని కోర్టును ఆశ్రయించినట్లు రైతులు చెప్పారు. గత ఆగస్టు నెలలో విజయదశమి పండుగ రోజూ ఇదే విధంగా కోర్టును ధిక్కరించి పనులు చేపట్టారు. అప్పట్లో ప్రభుత్వంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.తర్వాత పనులు నిలిపివేశారు. అప్పటి నుంచి రైతులకు ఎలాంటి నోటీసులుగానీ సంప్రదింపులు గానీ చేయకుండా గురువారం ఏకంగా జేసీబీలు, హిటాచీలు తీసుకొచ్చి పనులు చేయడానికి అధికారులు సమయాత్తమయ్యారు. దీంతో రైతులు కుటుంబ సభ్యులతో కలసి పనులను అడ్డుకున్నారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేశ్వర్, కదిరి ఆర్డీఓ రామమోహన్, డీఎస్పీ రామవర్మ తదితరులు పోలీసు బలగాలతో పనులు జరిగే చోటకు చేరుకున్నారు. రైతులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పనులు కొనసాగించవచ్చని డిశంబర్ 29వ తేదీన హైకోర్టు నుంచి ఆర్డర్స్ వచ్చాయని అధికారులు తెలిపారు. అయితే కోర్టు సీలు లేకుండా ఉండడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కాపీ ఆన్‌లైన్‌లో తీసుకురావడంతో సీలు లేదని పరిహారం సైతం కోర్టులో అప్పగించినట్లు ఉత్తర్వులు చూపించారు. అనంతరం రైతులు వారి న్యాయవాదితో మాట్లాడారు. ఆర్డీఓ రామమోహన్ మాట్లాడుతూ ఎకరా రూ.23 లక్షలతో పాటు కోర్టులో కేసు నెగ్గితే అదనంగా మరో రూ.11.5 లక్షలు వస్తాయని చెప్పారు. రైతులు కోర్టుకు మరో సా రి వెళ్లడానికి ఆస్కారముందని నోటీసుల్లో ఉన్నట్లు చెప్పడం తో మరో సారి కోర్టును ఆశ్రయిస్తామని రైతులు పేర్కొన్నారు.

**ప్రభుత్వం అన్యాయం చేస్తోంది :** ఎంతో కాలం నుంచి టీడీపీని నమ్ముకొని ఉన్నామని, అయితే ఈ ప్రభుత్వం తమకు తీవ్ర అన్యాయం చేసిందని రైతులు మండిపడ్డారు. పక్క పొలం యజమానికి ఎకరాకు రూ.1.62 కోట్లు చెల్లించిన ప్రభుత్వం.. తమకు మాత్రం ఎకరాకు రూ.23 లక్షలు మాత్రం చెల్లించి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. సీఎం డౌన్‌డౌన్, ఎమ్మెల్యే డౌన్‌డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎట్టకేలకు పోలీస్‌భద్రత నడుమ కాలువ పనులు ప్రారంభించారు.

# పరిహారం అడిగితే వాహనంతో ఢీ కొట్టారు!

• రైతుకు గాయాలు • ఆస్పత్రికి తరలింపు

**గుంతకల్లు రూరల్:** జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూమి కోల్పోయిన ఓ రైతు పరిహారం అడిగితే..ఓ కాంట్రాక్టర్ తన వాహనంతో ఢీ కొట్టి గాయ పరిచాడు. ఈ దారుణమైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలు.. గుంతకల్లుకు చెందిన రైతు వెంకటేశ్‌కు తిమ్మాపురం వద్ద 2.20 ఎకరాల పొలం ఉంది. జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం 1.57 ఎకరాలను సేకరిం చింది. మండలవ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన రైతులందరికీ నష్టపరిహారం జమకాగా, బాధిత రైతు వెంకటేష్‌కు మాత్రం ఇంతవరకూ రూ.7లక్షలు (సగం) మాత్రమే అందింది. రావాల్సిన పరిహారం ఇప్పించాలంటూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకపోవడంతో విసిగిపోయిన రైతు రోడ్డు నిర్మాణపు పనులను అడ్డుకున్నాడు. సమస్య పోలీసుల వరకూ వెళ్లడంతో వారు 20 రోజుల గడువు విధించారు. గడువు దాటినా పరిహారం అందకపోవడంతో బాధిత రైతు గురువారం పొలం వద్దకు వెళ్లి రోడ్డు పనులను మరోసారి అడ్డుకున్నాడు. అదే సమయంలో అటుగా వచ్చిన కాంట్రాక్టర్ తరపు వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో.. నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ రైతును ఢీ కొట్టి వాహనాన్ని నిలపకుండా వెళ్లిపోయాడు. దీంతో గాయపడిన రైతును కుటుంబ సభ్యులు గుంతకల్లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రైతు వెంకటేష్

# మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

**గుత్తి రూరల్ :** మండలంలోని ఈశ్వరపల్లి గ్రామానికి చెందిన కె.నారాయణస్వామి(45) అనే వ్యక్తి గురువారం విషపుగుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. బాధితుడి బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నారాయణస్వామి మద్యానికి బానిసై జులాయిగా తిరిగేవాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి కుటుంబసభ్యులు దండించారు. దీంతో మనస్తాపం చెందిన అతడు ఇంట్లో నుంచి వెళ్లిపోయి రాత్రంతా మద్యం సేవించాడు. గురువారం బహిర్భూమికని వెళ్లి విషపు గుళికలు మింగాడు. అనంతరం ఇంటికి వచ్చి కుటుంబసభ్యులకు విషయం చెప్పగా అతడిని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స ప్రారంభించే లోపే అతడు మృతి చెందాడు. అతడికి భార్య లలిత, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సాక్షి క్లాసిఫైడ్స్

## Real Estate

### SITES / PLOTS FOR SALE

■ DTCP అప్రూవ్డ్ సైట్స్/ప్లాట్స్ KIA మోటార్స్ దగ్గర BELకి ఎదురుగా సులభ చెల్లుబాటు సదుపాయముతో సంప్ర।। 8099761761, ప్రీతి డెవెలపర్స్ ప్రై.లి. www.royalprovince.com. [A-3883]

### ప్రగతి రియల్ ఎస్టేట్

■ ATP టౌన్‌కి 6 కి.మీ. లోపు అన్ని రకాల ఇండ్లు, స్థలాలు అపార్ట్‌మెంట్స్ అర్జెంట్‌గా అమ్మబడును / కొనబడును. మీ బడ్జెట్‌లో స్థలం చూపించి క్వాలిటీతో ఇల్లు / కాంప్లెక్స్‌లు నిర్మించి ఇవ్వబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం కల్పించబడును. 9491429708. [A-827]

### రియల్ ఎస్టేట్

■ ATP-బెంగళూరు హైవే R.K. ఫంక్షన్ హాల్ తర్వాత డూప్లెక్స్ హౌస్‌లు 2BHK కలవు. & ATP, తాడిపత్రి, అమరావతి హైవే కొర్రపాడు దగ్గర్లో 15 సెంట్ల ఫామ్‌హౌస్‌లు కలవు. సంప్ర : అబ్దుల్ : 9502861299 [A-3903]

### బాడుగకు కావలెను

■ అనంతపురం నగరంలో Skill Development Training Centre కొరకు 100 మంది విద్యార్థులు ఉండుటకు School (or) College Building బాడుగకు కావలెను. Contact : 9550970818, 8919704962 [A-3895]




## Education

### PHYSICS TUITIONS

■ PHYSICS - TUITION చెప్పబడును. Basics in Physics & Chemistry Objectives for NEET, JEE & I.P.E. also. Cont: 9154427264, 6281650379. [A-599353]

## Services

### కొవ్వొత్తుల తయారీ

■ మైనపు వత్తులు తయారు చేసి రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకులు మేమే ఇస్తాం...కొంటాం... నో చార్జెస్. శాంతి క్యాండిల్స్. సంప్ర: 7550180671, 7550180681. [K-595130]

### JC క్యాండిల్స్ కడప

■ కొవ్వొత్తులు తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. అచ్చు, మైనం అతి తక్కువ ధరకే లభించును. బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. సెల్: 8142565996 [C-885386]

### GOLD FINANCE

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617542]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6124]

### BUSINESS OFFER



■ శశిశ్రీ క్యాండిల్స్&అగరబత్తులు,కప్పుసాంబ్రాన్ని తయారి నేర్పించబడును. అచ్చులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసిన వాటిని కొనబడును.9542424959, 7097835856. [T-0890834]

### AYURVEDIC



### AYURVEDA

■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

### ASTROLOGY

### శ్రీకృష్ణ జ్యోతిష్యాలయం

■ మైసూర్‌కు చెందిన ప్రఖ్యాత జ్యోతిష్యులు శ్రీ జనార్ధన్ జ్యోషి గారు, మీ బొటన వ్రేలి ముద్ర, హస్త రేఖ,జాతకం చూసి సంపూర్ణ భవిష్యత్ చెప్పెదరు.అన్ని సమస్యలకు శాశ్వత, శాస్త్రోక్త, శీఘ్ర పరిష్కారం చూపెదరు. జాతకం లేని వారికి నామశాస్త్రం ప్రకారం చెప్పెదరు. & స్వచ్ఛమైన జాతి రాళ్ళు చెప్పెదరు. సంప్ర: దేవాంగభవనం, రూ.నెం. 301, 1వ రోడ్డు, ATP, 9908626148 [A-3522]

### BEAUTY CARE

■ సున్నిపిండి సోప్, హెయిర్ రిమూవర్ ఆయిల్, ఫరెవర్,క్లాసిక్ బ్యూటీక్రీం,వాటర్ హైర్ ఆయిల్స్,స్త్రీల చెస్ట్ ఫిట్ ఆయిల్స్(450/-), ఆర్థిక స్తోమత కల్గిన ఏరియా డీలర్: 9866966117. [T-0890598]

## Wanted

### WANTED

■ రాజు ఫ్లెక్స్ ప్రింటింగ్ నందు ఫొటోషాపులో అనుభవం ఉన్న డిజైనర్లు కావలెను. తెలుగు టైపింగ్ రావలెను. జీతం : 10,000/- అనుభవం గల వారికి ప్రాధాన్యత. 9866366635, 9177198103. [A-3902]

■ బెంగళూరు నందు పనిచేయుటకు 10th, ఇంటర్, I.T.I., డిప్లొమా అభ్యర్థులు కావలెను. జీతం : 11 వేలు + PF + ESI, ఎటువంటి ఫీజు లేదు. డైరెక్ట్ జాయినింగ్ : 9642091514 [A-599355]

■ ఉద్యోగాలు: అనంతపురం, ధర్మవరంలో YMMC కంపెనీలో10th, ఇంటర్,డిగ్రీ,28 సం. లోపు యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కలవు.నో ఫీ, రూం ఫ్రీ. 8688427370. [T-0890794]

■ వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ।।వై, జూ।।అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/- వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్రః 99488 50862, 99488 50896 [G-628]

■ ప్రముఖ సంస్థలో పని చేయుటకు యువతీయువకులు మంచి సువర్ణ అవకాశం. ఆకర్షణీయమైన జీతం. అందరూ అర్హులే. సంప్ర: 7032699299. [M-598535]

■ TV 24x7 న్యూస్ ఛానల్‌లో పని చేయుటకు న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Qly: ఇంటర్/ డిగ్రీ, జీతం: 18,000/-. ఫోన్: 9553009758, 9676452995. [H-684217]

■ కంప్యూటర్ టైపింగ్ వర్క్ MS Words లో టైప్ చేయాలి నెలకు అత్యధిక సంపాదన మీ వద్ద కంప్యూటర్ ఉంటే చాలు srsbpokp @gmail.com ఫోన్:7416729856. [H-684456]

■ NMMకంపెనీATPలోనిగుంతకల్,కళ్యాణ దుర్గం, హిందూపురం,కదిరి,తాడిపత్రిల్లో క్రొత్త బ్రాంచ్‌లకు 10th-డిగ్రీP/Fయువతీ,యువకులు కావలెను. జీః 10వేలుఆపైన,నోఫీ,రూంఫ్రీ,కదిరి, 8179527377. [T-0890795]

■ మీ జిల్లాలోని LTD కంపెనీలకు సూపర్ వైజర్స్ హెల్పర్స్ ఇన్‌చార్జ్, టీం లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+ భోజనం ఫ్రీ. 96406 56625, 96407 05668 [G-685]

■ తిరుపతిలోని ప్రముఖ మెన్స్ సెలూన్‌లో పనిచేయుటకు హేర్ కటింగ్, బ్యూటీషన్‌పై అనుభవం ఉన్నవారు కావలెను. 9966608822, 9533333613 [T-881999]

■ తాడిపత్రిలోని ఆయుష్ హోమియో కేర్ నందు పనిచేయుటకు యువతి, యువకులు కావలెను.Age:20-40 సం।।8185731051, 7981188471 [C-699360]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■ Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ।।వైజర్స్(34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ సోలార్ కంపెనీ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 15 వేలు + రూం ఫ్రీ. ఇంటర్వ్యూ: 4,5-01-18, సంప్ర: నవత ట్రాన్స్‌పోర్ట్ opp: విద్యుత్ భవన్, కొత్త బస్టాండ్ కర్నూలు. 70327 82366. [L-700551]

■ శ్రీ సాయిరాం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనంతపురం (లోకల్) నందు జాబ్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ రిసెప్షనిస్ట్స్, టెలికాలర్స్, Tally ఆపరేటర్స్, సూపర్‌వైజర్, సేల్స్ బాయ్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టీచర్స్, వార్డెన్స్ కావలెను. Qua : 10th to P.G. సంప్ర।। రాజు రోడ్డు, ATP. Cell: 8977578478 [A-3897]

## గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# మహిళలకు రక్షణ కరువు

వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కృష్ణవేణి




మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కృష్ణవేణి

**అనంతపురం:** టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ కరువైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కృష్ణవేణి ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గజల్ శ్రీనివాస్ మహిళను లైంగికంగా వేధించడం హేయమైన చర్య అన్నారు. అంతేకాక నిందితుడ్ని మంత్రి మాణిక్యాలరావు వెనుకేసుకురావడం సిగ్గుచేటన్నారు. గతంలో టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మహిళా తహసీల్దార్‌పై దాడి చేస్తే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. అలాగే విశాఖపట్నం జిల్లాలో దళిత మహిళను వివస్త్రను చేసి దారుణంగా అవమానపరిచిన ఘటన ఇటీవలే చోటు చేసుకుందని దుయ్యబట్టారు. మరో పక్క మన జిల్లాలో కొద్ది రోజుల కిందట జల్లిపల్లిలో మహిళపై అధికార పార్టీ నేతలు చెప్పులతో దాడి చేయడం సమాజాన్ని నివ్వెరపోయేలా చేసిందన్నారు. మహిళలపై ఇంతటి దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం దారుణమన్నారు. మహిళా సాధికారత అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. సమావేశంలో కార్పొరేటర్లు గిరిజమ్మ, కేసీ జానకి, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కేవెల్ దేవి, జిల్లా కార్యదర్శి ఎస్.అన్సర్ జాన్, ప్రధాన కార్యదర్శులు కె.పార్వతి, బుక్కరాయసముద్రం కొండమ్మ, కె.భారతి, మునీరా పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూ క్రికెట్ జట్టుకు పీవీకేకే విద్యార్థి



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

**అనంతపురం టౌన్:** జేఎన్‌టీయూ క్రికెట్ జట్టుకు పీవీకేకే కళాశాలలో ఎంబీఏ రెండో సంవత్సరం చదువుతున్న హరీష్ అనే విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ నెల 5 నుంచి విశాఖపట్నంలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా గురువారం హరీష్‌ను కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, పీడీ ధనుంజయ్యలు అభినందించారు.

## ట్రైనర్లకు దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం టౌన్:** ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించనున్న ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్ శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై, వ్యవస్థాపక రంగంలో మూడేళ్ల అనుభవం ఉండి ఆసక్తి ఉన్న వారు www.jobskills.apssbc.in వెబ్‌సైట్‌లో ఈ నెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఓపీ విభాగాన్ని కంప్యూటరైజ్ చేయాలి

• ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

**అనంతపురం న్యూసిటీ:** సర్వజనాస్పత్రిలోని ఓపీ విభాగాన్ని కంప్యూటరైజ్ చేయాలని ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగన్నాథ్‌కు సూచించారు. గురువారం ఆస్పత్రిను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపీ విభాగంలో ఒక్క మందుల చీటీ మాత్రమే ఇస్తున్న దానిపై ఆయన ఆరా తీశారు. అక్కడి సిబ్బంది స్టేషనరీ సరఫరా లేదని చెప్పడంతో ఎమ్మెల్యే ఆస్పత్రి యాజమాన్యంపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు, ఆర్ఎంఓ డాక్టర్ జమాల్‌బాషా, అసిస్టెంట్ ఆర్ఎంఓ డాక్టర్ విజయమ్మ, మేనేజర్ శ్వేత పాల్గొన్నారు.

## ఓడీఎఫ్ నగరంగా తీర్చిదిద్దుదాం



ర్యాలీలో నగరపాలక కమిషనర్, విద్యార్థులు

**అనంతపురం న్యూసిటీ:** బహిరంగ మల విసర్జన రహిత(ఓడీఎఫ్) నగరంగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వామ్యులవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీఎస్.మూర్తి పిలుపునిచ్చారు. గురువారం ఓడీఎఫ్‌పై నగరంలో ర్యాలీ చేపట్టారు.ర్యాలీ నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి సప్తగిరి సర్కిల్, చర్చి మీదుగా తిరిగి నగరపాలక సంస్థ వరకు సాగింది. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీ చోరీ

**అనంతపురం న్యూసిటీ:** సర్వజనాస్పత్రిలోని డంపోయార్డులో ఉన్న ట్రాక్టర్ బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు తొలగించి దొంగలించారు. ఈ విషయాన్ని గురువారం శానిటేషన్ నిర్వాహకులు ఆస్పత్రి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. సెక్యూరిటీ విభాగం వైఫల్యంతోనే ఆస్పత్రిలో తరచూ దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## పోలీసుల ఔదార్యం



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కమాండర్ జగదీష్

**అనంతపురం రూరల్:** 14వ బెటాలియన్ ఏపీఎస్పీ 2007 బ్యాచ్ పోలీసు సిబ్బంది పది సంవత్సరాల విధులు ముగించుకున్న సందర్భంగా 39 మంది పోలీస్ సిబ్బంది కలిసి గురువారం ఉప్పరపల్లి వద్ద ఉన్న బైబిల్ మిషనరీ సొసైటీ ఆశ్రమంలో లక్ష రూపాయల విలువ చేసే మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా 14వ బెటాలియన్ ఏపీఎస్పీ కమాండర్ వి.జగదీష్ కుమార్ హాజరై వాటిని ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ దేవదాస్ కమాండర్ జగదీష్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం పిల్లలకు దుస్తులు, స్వీట్లు అందించి వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ సొసైటీ చైర్మన్ దేవదాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పరమహంస యోగానందుల జయంతి

**అనంతపురం కల్చరల్:** యోగదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీపరమహంస యోగానందుల వారి జయంతిని శుక్రవారం స్థానిక లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు యోగద సత్సంగ మండలి జిల్లా నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

# వైభవం..ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం



**అనంతపురం కల్చరల్:** రంగస్వామినగర్‌లో కొలువైన ననసకోట ముత్యాలమ్మ ఆలయ 16వ వార్షికోత్సవ వేడుకలు గురువారం నేత్రపర్వంగా జరిగాయి. ఆలయ నిర్వాహకులు టీవీ నారాయణస్వామి నేతృత్వంలో ఉదయం నుంచే సుప్రభాత సేవలు, హోమాలు, ప్రత్యేక పూజలతో సందడి ప్రారంభమైంది. మహిళా భక్తులు బోనాలు సమర్పించిన అనంతరం సామూహిక లలితా సహస్రనామ పారాయణం చేశారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపు ఘనంగా జరిగింది. అనంతరం ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో సేవలందించిన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు అభినందన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రవిశేఖరరెడ్డి, చంద్ర, రామస్వామి, సాంబ, యువరాణి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సకలాంగులతో సమానంగా రాణించాలి

**అనంతపురం సప్తగిరి సర్కిల్:** సకలాంగులతో సమానంగా వికలాంగులు రాణించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక శిల్పారామంలో లూయీ బ్రెయిలీ 209వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన, వికలాంగుల సంక్షేమ సంఘం ఏడీ రవీంద్ర, ఎంపీడీఓ ఓబుళమ్మలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏడీ రవీంద్ర మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం కేటాయించిన ఉపకరణాలను త్వరలో అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా గత రెండు రోజుల నుంచి జిల్లాలోని క్రీడాకారులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో లూయీ బ్రెయిలీ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు నాగరాజు, భాస్కర్, జలంధర్, గంగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

**అనంతపురం**

| | |
|---|---|
| నీలిమ | - రాజాది గ్రేట్ |
| ఎస్వీ సినీమాక్స్ | - ఎంసీఎ |
| త్రివేణి | - టైగర్ జిందాహై |
| తరంగిణి | - ఒక్క క్షణం |
| తేజస్విని | - జవాన్ |
| శాంతి | - హలో |
| సుధ | - 2 కంట్రీస్ |
| గౌరి | -జుమాన్‌జీ |
| గంగ | - ఒక్క క్షణం |
| గాయత్రి | - 2 కంట్రీస్ |
| గౌతమి | -ప్రాజెక్టు జడ్ |

## అలరించిన కళా ప్రదర్శనలు




నృత్యం చేస్తున్న చిన్నారులు

**అనంతపురం కల్చరల్:** నగరంలోని కృష్ణ కళామందిరం వేదికగా జన్మభూమి సాంస్కృతిక కేంద్రంలో గురువారం రాత్రి జరిగిన పలు కళా ప్రదర్శనలు అందర్నీ అలరించాయి. కళా సంస్థలు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో శాస్త్రీయ, జానపద, సినీ గీతాల సందడి హుషారుగా సాగింది. కృష్ణమూర్తి రాజు కూచిపూడి కళాకేంద్రం, కేఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, క్రిస్టోస్, విశ్వభారతి తదితర సంస్థల విద్యార్థులు, మిమిక్రీ కళాకారులు సృజనను చాటుతూ ఆటపాటలతో ప్రేక్షకులకు వినోదం పంచారు. కార్యక్రమంలో సమాచార శాఖ సహాయ సంచాలకులు జయమ్మతో పాటు పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా లూయీ బ్రెయిలీ జయంతి

**అనంతపురం టౌన్:** లూయీ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను గురువారం జాతీయ అంధుల సమాఖ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ 2018 సంవత్సరాన్ని అంధుల ఆరోగ్య సంవత్సరంగా ప్రకటించి వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. కెనరా బ్యాంక్ ఉద్యోగుల సంఘం నాయకులు అరుణ్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంధుల సమాఖ్యకు చేయూతను అందిస్తామన్నారు. అనంతరం అంధుల సమాఖ్యకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. పామయ్య, మధుసూదన్, ఉమామహేశ్వర్, లక్ష్మీనారాయణ, రవి, రామాంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంధ బాలికలు నిర్వహించిన పాటల కచేరి ఆకట్టుకుంది.

# What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల





## CO-ORDINATE GEOMETRY

### Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A $(x_1, y_1)$ and B $(x_2, y_2)$ internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.




- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A $(x_1, y_1)$, B $(x_2, y_2)$ and C $(x_3, y_3)$ is the numerical value of expression $=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD




### Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

**Slope:**

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points $(x_1, y_1)$ and $(x_2, y_2)$ is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

### Model Problems

**1.** Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

**Sol:** Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x,y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$
$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$
$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

**2.** If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

**A.** We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)
7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB
$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$
So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$
$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

**3.** If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

**A.** Midpoint of the line segment joining A $(x_1, y_1)$, B $(x_2, y_2)$ is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore(5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$
$$\Rightarrow\left(\frac{\frac{x}{2}+x+1}{2}\right)=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$
$$\Rightarrow 3x+2 = 20 \Rightarrow x = 6$$
$$\left(\frac{\frac{y+1}{2}+y-3}{2}\right)=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$
$$\Rightarrow 3y–5 = –8 \Rightarrow 3y = –8+5 \Rightarrow y = –1.$$

**4.** The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

**A.** Centroid of $(x_1, y_1)$, $(x_2, y_2)$ and $(x_3, y_3)$ = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

$$\text{i.e. }(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$$
$$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$$
$$\frac{y+1}{3}=0\Rightarrow y=-1 \quad \therefore (x, y) = (–5, –1)$$

**5.** If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

**A.** We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

$$\text{i.e. }\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$$
$$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$$
$$\Rightarrow p = 15 - 8 = 7 \quad \therefore p = 7$$

**7.** Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

**A.** Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$
$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

**8.** Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

**A.** Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

**6.** Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

**A.** Area of triangle

$$=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$$
$$=\frac{1}{2}|0(0-2)+3(2-0)+0(0-0)|$$
$$=\frac{1}{2}|6| = 3 \text{ sq.units}$$

**Note:** Area of the triangle whose vertices are(0,0), $(x_1,y_1)$, $(x_2,y_2)$ is: $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$

**9.** If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

**A.** The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

**10.** Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

**A.** Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

$$\text{i.e. }2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$$
$$\Rightarrow – 2 = 2(x–2) \Rightarrow 2x = 2 \Rightarrow x = 1.$$

**11.** The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

**A.** Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y)
since C is the mid point of AB.
∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$
$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$
$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

# ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్.

## మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
   1) అనెలిడ
   2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
   4) ఆర్థ్రోపొడ
2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
   1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
   3) అనెలిడ 4) పొరిఫెర
3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
   1) గుండ్రటి పురుగులు
   2) బద్దె పురుగులు 3) వానపాములు
   4) కీటకాలు
4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) హెకెల్ 2) విట్టేకర్
   3) కోప్‌లాండ్ 4) లిన్నియస్
5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
   1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
   3) ఫంజి 4) మొనీరా
6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
   1) ఫంజి 2) మొనీరా
   3) ప్రొటిస్టా 4) ప్లాంటే
7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
   1) ప్రజాతి 2) జాతి
   3) ఉపజాతి 4) కుటుంబం
8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) లిన్నియస్ 2) హెకెల్
   3) జాన్‌రే 4) హుకర్
9. పరాశురుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
   1) ఆయుర్వేద గుణం
   2) పుష్ప లక్షణం 3) ఆవాసం
   4) ఏదీకాదు
10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
    1) రాజ్యం 2) వర్గం
    3) కుటుంబం 4) రంగం
11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
    1) ప్రొటిస్టా 2) ఫంజి
    3) మొనీరా 4) ప్లాంటే
12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
    1) ప్రొటిస్టా 2) మొనీరా
    3) మెటాఫైటా 4) మెటాజోవా
13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
    1) మొనీరా 2) ప్రొటిస్టా
    3) ఫంజి 4) ఎనిమేలియా
14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
    1) అన్నీ బహుకణ జీవులు
    2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
    3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
    4) పైవన్నీ సరైనవే
15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
    1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ
    3) అనెలిడ 4) పొరిఫెరా
16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
    1) ఇఖైనోడర్మట
    2) మొలస్కా 3) అనెలిడ
    4) ఆర్థ్రోపొడ
17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
    1) అనెలిడ 2) మొలస్కా
    3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట
18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
    1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
    3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ
19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
    1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
    3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి
20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
    1) 1856 2) 1758
    3) 1859 4) 1885
21. పట్టుపరుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
    1) లూయిస్ పాశ్చర్
    2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
    3) ఆచార్య మహేశ్వరి
    4) టి.ఎస్. వెంకట్రామన్
22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
    1) నాగ్‌పూర్ 2) పుణె
    3) లక్నో 4) కటక్
23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
    1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
    3) విలియమ్ హార్వే
    4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
    1) జంతు భౌగోళిక శాస్త్రం
    2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
    3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ
25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
    1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
    3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ
26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
    1) ధనుర్వాతం
    2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
    4) టైఫాయిడ్
27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
    1) బాక్టీరియల్ 2) వైరల్
    3) 1, 2 4) ఫంగల్
28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
    ఎ) మలేరియా బి) బోదకాలు
    సి) డెంగ్యూ డి) మెదడువాపు
    1) ఎ, బి 2) ఎ, సి, డి

డీఎస్సీ
బయాలజీ
ప్రత్యేకం

    3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
    1) అతి శీతల 2) అతి ఉష్ణ
    3) సాధారణ 4) 1, 2
30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
    1) కలరా బాక్టీరియా
    2) క్షయ బాక్టీరియా
    3) అల్సర్ బాక్టీరియా
    4) ప్లేగు బాక్టీరియా
31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
    1) విల్కిన్‌సన్, మేయర్
    2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే
    4) మాల్ఫీజీ, హార్వే
32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
    1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
    2) శరీర ధర్మ శాస్త్రం
    3) అణుజీవ శాస్త్రం
    4) జీవరసాయన శాస్త్రం
33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
    2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute )
    3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
    4) IARI, IISR
34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    ఎ) NIN(National Institute of Nutrition)
    బి) NIO(National Institute of Oceanography)
    సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
    డి) NIV(National Institute of Virology)
    1) ఎ, డి 2) బి, సి
    3) బి, డి 4) ఎ, సి
35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
    1) కుటుంబం 2) ప్రజాతి
    3) జాతి 4) తరగతి
36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
    1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
    2) గతిశీలమైంది 3) స్థిరమైంది
    4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం
37. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
    c) ఎల్లాప్రగడ సుబ్బారావు
    d) జోనస్ సాల్క్
    ఆవిష్కరణ
    i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
    iii) పోలియో వ్యాక్సిన్
    iv) మశూచి వ్యాక్సిన్
    1) a-ii, b-iii, c-iv, d-i
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
    1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
    3) గాల్జీ 4) అరిస్టాటిల్
39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
    1) నెమేమియా గ్రూ
    2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
    4) స్టీఫెన్ హేల్స్
40. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) సర్ రొనాల్డ్ రాస్
    b) వాట్సన్, క్రిక్
    c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
    d) హరగోవింద్ ఖొరానా
    నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
    i) 1902 ii) 1968
    iii) 1945 iv) 1962
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
41. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) డార్విన్
    b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
    d) రుడాల్ఫ్ విర్కోవ్
    గ్రంథం
    i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
    ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
    iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
    iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-ii, b-iii, c-iv, d-i
    4) a-iii, b-ii, c-i, d-iv
42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
    1) కేన్సర్ 2) టైఫాయిడ్
    3) పోలియో 4) డెంగ్యూ
43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
    1) ఇంధనాలు
    2) ఎముకలు 3) పాదముద్రలు
    4) శిలాజాలు
44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
    1) పంచానన్ మహేశ్వరి
    2) టి.ఎస్. వెంకట్రామన్
    3) బీర్బల్ సహానీ
    4) ఎం.ఎస్. స్వామినాథన్
45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
    1) రుడాల్ఫ్ విర్కోవ్
    2) థియొడర్ ష్వాన్
    3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్
46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
    1) ప్రొటిస్టా 2) మొనీరా
    3) ప్లాంటె 4) ఫంజి
47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
    1) మమ్మేలియా
    2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
    4) నెమటోడ
48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
    1) సర్ రోనాల్డ్ రాస్
    2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
    4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
    1) పొరిఫెర 2) టినోఫోర
    3) ఇఖైనోడర్మట 4) నెమటోడ
50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
    1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
    3) ఫంజి 4) మొనీరా

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 3 | 3) 2 | 4) 3 | 5) 3 |
| 6) 3 | 7) 1 | 8) 3 | 9) 2 | 10) 4 |
| 11) 3 | 12) 1 | 13) 1 | 14) 1 | 15) 3 |
| 16) 4 | 17) 3 | 18) 2 | 19) 1 | 20) 2 |
| 21) 1 | 22) 3 | 23) 1 | 24) 1 | 25) 3 |
| 26) 4 | 27) 3 | 28) 4 | 29) 4 | 30) 3 |
| 31) 2 | 32) 2 | 33) 3 | 34) 4 | 35) 3 |
| 36) 3 | 37) 2 | 38) 2 | 39) 1 | 40) 1 |
| 41) 3 | 42) 3 | 43) 4 | 44) 1 | 45) 2 |
| 46) 2 | 47) 2 | 48) 3 | 49) 2 | 50) 3 |





నాన్నా చెప్పవా

## నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు ($H_2o$)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదార్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండటం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


## అంకెలు కలపండి రంగులు వేయండి






ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





నుండి లోపలికి వెళ్లి నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

## ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



మీకు తెలుసా?

## సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.

సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

# అనంత బోణి


కూచిపూడి నృత్యం చేస్తున్న సీబీఆర్ విద్యార్థిని

- న్యూజిలాండ్ జట్టును చిత్తు చేసిన అనంత జట్టు
- ఇన్విటేషన్ టోర్నీలో భారీ స్కోరుతో విజయం

**అనంతపురం సప్తగిరి సర్కిల్:** అనంతపురం జట్టు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నీలో బోణి కొట్టింది. హట్‌హాక్స్ న్యూజిలాండ్ అండర్–15 జట్టుపై అనంతపురం క్రికెట్ అకాడమీ అండర్–14 జట్టు విజయం సాధించింది. గురువారం స్థానిక అనంత క్రీడా గ్రామంలో న్యూజిలాండ్, అనంత జట్ల మధ్య ఈ వన్డే మ్యాచ్ జరిగింది.

**మ్యాచ్ వివరాలు**

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు ఫీల్డింగ్‌ను ఎంచుకుంది. అనంత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 273 పరుగులు చేసి 9 వికెట్లు కోల్పోయింది. జట్టులో రాకేష్ 71 , జయకృష్ణ 68 పరుగులు చేశారు. న్యూజిలాండ్ జట్టు బౌలర్లలో జాకబ్ మేడినన్ 4, విల్‌స్టి వెన్స్ 2 వికెట్లు సాధించారు. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు అనంత బౌలర్ల ధాటికి 186 పరుగులకే కుప్పకూలింది. అనంత బౌలర్లలో ప్రదీప్ 3, లోహిత్‌సాయి 2, తన్వీర్ 2 వికెట్లు తీశారు. న్యూజిలాండ్ జట్టు బ్యాట్స్‌మెన్లలో ఓబె మెయంగ్ 24, ఆర్చి వాల్సన్ 27 పరుగులు మాత్రమే చేయగలిగారు. దీంతో అనంత జట్టు 87 పరుగులతో విజయం సాధించింది.

**క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది**

క్రీడల ద్వారా స్నేహభావం పెరుగుతుందని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ తెలిపారు. గురువారం స్థానిక అనంత క్రీడా మైదానంలో అనంతపురం జిల్లా క్రికెట్ అకాడమీ, హట్ హాక్స్ న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ప్రారంభోత్సవానికి ఆయనతో పాటు న్యూజిలాండ్ జట్టు కార్యదర్శి రవి కృష్ణమూర్తిలు అతిథులుగా హాజరయ్యారు. గెలుపోటములను సమానంగా తీసుకుని ప్రతి క్రీడాకారుడు తన ఆటతీరును మెరుచుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీటీ సీబీఆర్ విద్యార్థులు కూచిపూడి, గురువయ్యల వేషధారణతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఆర్డీటీ హాస్పెటాలిటీ డైరెక్టర్ విశాల ఫెర్రర్, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాంఛో ఫెర్రర్


టోర్నీలో తలపడుతున్న అనంత, న్యూజిలాండ్ జట్లు

# త్వరలో ఖాళీలను భర్తీ చేస్తాం

**గుంతకల్లు టౌన్:** జిల్లాలోని పట్టణ పోలీస్‌స్టేషన్‌లలో సిబ్బంది ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపడతామని ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. గురువారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన పీఎస్ ఆవరణలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న పట్టణాల్లో సిగ్నలింగ్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతినెలా ట్రాఫిక్ నియంత్రణ కమిటీ సమావేశాలతో పాటు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌ల నిర్వహణను యథావిధిగా కొనసాగించే దిశగా చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశించామన్నారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో డార్మెటరీ హాల్ నిర్మాణంతో పాటు పికెటింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు చర్యలకు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాజమండ్రిలో మౌజన్‌ను హత్యచేసిన కేసులో నిందితుడు మణిరత్నం కాదని మీడియాలో వైరల్ అవుతున్న వార్తలను ఆయన కొట్టిపరేశారు. ఆ రకమైన నేరాలు చేసిన చరిత్ర మణికి ఉందని, శాస్త్రీయ ఆధారాలు పక్కాగా దొరకడం వల్లనే అతన్ని అరెస్ట్ చేశారన్నారు.


రిసెప్షన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ

# యోగానంద డబుల్ సెంచరీ

**అనంతపురం సప్తగిరి సర్కిల్:** అనంతకు చెందిన ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ యోగానంద అండర్–16 అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీల్లో డబుల్ సెంచరీ సాధించి రికార్డు ఘనత సాధించాడు. బీసీసీఐ ఆధ్వర్యంలో గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో జరుగుతున్న అంతర్ రాష్ట్ర అండర్–16 క్రికెట్ పోటీల్లో ఆంధ్ర, నాగాలాండ్ జట్ల మధ్య మ్యాచ్ నిర్వహించారు. మొదట బ్యాటింగ్ చేసిన నాగాలాండ్ జట్టు 56 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్టు 801 పరుగులకు 2 వికెట్ల వద్ద తన ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో అనంతకు చెందిన యోగానంద 260 బంతుల్లో 217 పరుగులు చేసి రనౌట్‌గా వెనుదిరిగాడు. మరో బ్యాట్స్‌మెన్ నితీష్‌కుమార్‌రెడ్డి 441 పరుగులు చేసాడు. యోగానంద, విశాఖపట్టణంకు చెందిన నితీష్‌కుమార్ రెడ్డి ఓపెనింగ్‌లో 535 రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.



## ఆశీర్వచనం


కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..


ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు


జగనన్నకు ఆశీర్వచనాలు

## కొండంత భరోసా


కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

## హాయ్ అన్నా


అన్నతో కరచాలనం చేయాలని..

ప్రజా సంకల్ప యాత్ర


ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు


ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..


నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..


అధైర్యపడొద్దు : పెద్దూరులో ఓదార్పు


అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..


ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..

# నవ వసంతం


అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో జగనన్నతో చెల్లెమ్మలు


ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
*చెల్లెమ్మ ముఖంలో సంతోషం*

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
*మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం*

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
*జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం*

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే


పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లిం

• కోలాహలం


పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

## దివ్యమైన ఊరట


దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

Praja Sankalpa Yaatra




## హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

## మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

## సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

## ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

## 'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం